RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 14 ఆగస్ట్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:63

## జనహిత పాదయాత్ర ను విజయవంతం చేయాలి..

## మహేష్ కుమార్ గౌడ్.. టీపీసీసీ అధ్యక్షులు..




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన ఈ రోజు జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్.. జిల్లా ఇంచార్జ్ లు మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతోపాటు డీసీసీ లు.. జిల్లా ఇంచార్జ్ లు పాల్గొన్నారు..

మహేష్ కుమార్ గౌడ్.. టీపీసీసీ అధ్యక్షులు..

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీలు వెంటనే వేయాలి..

కాంగ్రెస్ పార్టీ ఆస్తుల వివరాలు వెంటనే పంపాలి..

వరదల్లో ప్రజలకు అండగా ఉండాలి...

జిల్లాల్లోని గ్రామ, మండల, జిల్లా కమిటీలను ఈ నెలాఖరు లోగా పూర్తి చేసి పంపాలి..

24 నుంచి రెండో విడత జనహిత పాదయాత్ర ప్రారంభం అవుతుంది.

పాదయాత్ర లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా ప్రణాళికలు చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలి..

రాహుల్ గాంధీ గారు చేపట్టిన బీజేపీ ఈసీ అక్రమాలపై ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లో బాగా ప్రచారం చేపట్టాలి.

రాష్ట్రంలో తీవ్రమైన వర్షాలు వరద పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ప్రజలకు కాంగ్రెస్ క్యాడర్ అందుబాటులో ఉండి వారికి సహాయ సహకారాలు అందించి.. భరోసా కల్పించాలి.

ఓట్ చోర్ .. గద్దె చోడ్

ఓట్ల దొంగలు గద్దె దిగండి. .

ఉద్యమం...ఏఐసీసీ పిలుపు..

మూడు దశలలో ఉద్యమం...

ఆగస్టు 14న రాత్రి 8 గంటలకు దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో మాస్ క్యాండిల్ ర్యాలీ లు... ఈ ప్రదర్శన లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర, డీసీసీ కార్యవర్గం, ఎమ్మెల్సీలు, అనుబంధ సంఘాల నాయకులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు అన్ని విభాగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలి.

ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 7వరకు భారీ రాష్ట్ర స్థాయి ప్రదర్శనలు..రాష్ట్ర స్థాయి లో రాష్ట్ర రాజధాని మరియు ప్రధాన నగరాలలో ప్రదర్శన చేపట్టాలి. బీజేపీ ఈసీ కుమ్మక్కు పైన నాయకులు ప్రసంగించాలి. భారీ జన సమీకరణ చేపట్టాలి.

అన్ని విభాగాల నాయకులు సీనియర్ నాయకులు పాల్గొనాలి. పాదయాత్రలు, వాహన ప్రదర్శనలు చేపట్టాలి. ప్రజలను భాగస్వాములను చేసి బీజేపీ ఓట్ చోరీలపై ప్రసంగాలు చేయాలి..

సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జాతీయ స్థాయి లో ఉద్యమం.. నెల రోజుల పాటు గడప గడప కు తిరిగి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టాలి.

ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 5 కోట్ల సంతకాల సేకరణ చేయాలి. నాయకులు రాష్ట్రమంతటా తిరిగి సంతకాల సేకరణ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలి...

## భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి....

**మ్యుటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి...**

**వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం....**

**రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం సూచించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని.... కార్యాయాలూ పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో... సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈనెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం..ప్రజా ప్రభుత్వం

## డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క





వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా శ్రమిస్తున్న ఉద్యోగులు

భారీ వర్షాలు.. ప్రమాదకర పరిస్థితుల్లోనూ తమ నిబద్ధత చాటుకుంటున్న విద్యుత్ సిబ్బంది

ఓ వైపు భారీ వర్షాలు కురుస్తున్నా విద్యుత్ అంతరాయం కలగకుండా సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు.

చెట్లు, స్తంభాలు నేలకొరగడంతో వైర్లు తెగిపడినా గంటల్లో వాటిని యధా స్థితికి పునరుద్ధరిస్తున్నారు.

తాజాగా సిద్దిపేటలోని నాగసముద్రం చెరువు మధ్యలో తెగిపోయిన విద్యుత్ తీగలను పునరుద్ధరించేందుకు లైన్ మెన్ హైముద్దీన్ సాహసం చేశారు.

తాడు సాయంతో చెరువు మధ్యలోకి వెళ్లి స్తంభం ఎక్కి కనెక్షన్ ఇచ్చారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండండి

**నీటిపారుదల శాఖలో అన్ని విభాగాలకు సెలవులు రద్దు**

**ప్రాజెక్టులు,అనకట్టలు,కాల్వలతో పాటు చేరువులపై నిఘా పెంచాలి**

**విపత్తు సూచనలు కనిపిస్తే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలి**

**క్షేత్రస్తాయిలో పరిస్థితిలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించండి**

**-నీటిపారుదల శాఖాధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రానున్న మూడు నాలుగు రోజుల్లో భారీ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణశాఖా హెచ్చరిస్తున్న నేపద్యంలో రాష్ట్ర నీటి పారుదల శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు.

ప్రాజెక్టులు, అనకట్టలు, కాల్వలతో పాటు చెరువుల భద్రత పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిఘా పెంచాలని ఆయన సూచించారు.

విపత్తులు సంభవించే సూచనలు కల్పిస్తే అధికార యంత్రాంగాన్ని తక్షణమే అప్రమత్తం చేయాలన్నారు.ఆయా జిల్లాల కలెక్టర్లతో సహా అన్నివిభాగాల అధికారులతో నీటిపారుదల శాఖాధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాలతో ఎటువంటి నష్టాలు కలుగకుండా ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టేందుకు నీటిపారుదల శాఖాధికా రులు సన్నద్ధం కావాలని ఆయన చెప్పారు.క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటు ఎటువంటి సందర్భం ఎదురైన తక్షణ నివారణ చర్యలు తీసుకునేందుకు వీలుగా సిద్ధం కావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి అంజద్ హుస్సేన్ లతో పాటు ఆయా జిల్లాల సి.ఇ లకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు

## ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రానికి నేటి నుంచి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు.

ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు.

హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు.

అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

### రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు

### భారీ వర్షాలపై ఆయా కలెక్టర్లతో మాట్లాడిన

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ :- భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు.

ముఖ్యంగా విపత్తుల నిర్వహణా శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీరాజ్, రహదారులు, పోలీస్ విభాగాలతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితి గురించి ఆరా తీశారు. భారీ వర్షాలు కురుస్తున్న హనుమకొండ, వరంగల్ , జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు.

ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాజీవనానికి ముఖ్యంగా రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ప్రజాబలం

## 14 ఆగస్ట్ 2025 గురువారం

## భారత జాతీయ పతాక నేపథ్యం

త్రివర్ణపతాకం భారత దేశపు గడ్డమీద మొదటి సారిగా బోస్ చేత మణిపూరులో ఆవిష్కరించబడింది. 1923లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం అని పేరున్న భారత జాతీయ కాంగ్రెస్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వాడిన జెండా, అదే సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఈ పతాకాన్ని స్వల్పమార్పులతో – చరఖా స్థానంలో "ఆజాద్ హింద్" అన్న అక్షరాలు, ముందుకు దూకుతున్న పులిబొమ్మతో–వాడుకొంది. 20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యోద్యమం బాగా ఊపందుకున్నప్పుడు జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించే జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుడి శిష్యురాలైన ఐరిష్ వనిత సోదరి నివేదిత భారతదేశపు మొట్టమొదటి పతాకాన్ని రూపొందించింది. ఇది పసుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండా. జెండా మధ్య భాగంలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులున్నాయి. "(భారత) మాతకు వందనం" అనే అర్థం వచ్చే బెంగాలీ మాటలు (వందేమాతరం)" ఆ జెండా మీదున్నాయి. ఎరుపు స్వాతంత్ర్య పోరాటానికి, పసుపు విజయానికి, తెల్లతామర స్వచ్ఛతకు చిహ్నాలు. 1907 లో మేడం భికాజీ కామా ఎగరేసిన జండా మొట్ట మొదటి త్రివర్ణ పతాకం1905లో జరిగిన బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ జరిగిన ఒక నిరసన ప్రదర్శనలో 1906 ఆగష్టు7 న కలకత్తాలోని పార్శీబగాన్ స్క్వేర్లో శచీంద్ర ప్రసాద్ బోస్ చే ఆవిష్కరించ బడింది. ఈ పతాకాన్ని "కలకత్తా పతాకం" అంటారు. ఈ పతాకంలో సమాన వెడల్పుతో అడ్డంగా మూడు పట్టీలున్నాయి: పైన నారింజ రంగు, మధ్యలో పసుపుపచ్చ, క్రింద ఆకుపచ్చ పాటు సమాంతర గీతలను కలిగి ఉంది. పైపట్టీ మీద సగం విచ్చుకున్న ఎనిమిది తామర పూలు, క్రింది పట్టీ మీద నెలవంక, సూర్యుడు మధ్యలో దేవనాగరి లిపిలో "వందేమాతరం" అనే అక్షరాలు ఉన్నాయి. 1917 లో హోంరూల్ ఉద్యమంలో వాడిన జండా, 1907 ఆగష్టు 22 న మేడం భికాజీ కామా జర్మనీ లోని స్టుట్‌గార్ట్ లో మరో జండాను ఎగరేసింది. ఈ జండాలో పైన ఆకుపచ్చ, మధ్యన కాషాయం, అడుగున ఎరుపు రంగులు ఉన్నాయి. ఇందులో ఆకుపచ్చ ఇస్లాముకు, కాషాయం హిందూ, బౌద్ధాలకు సూచికలు. ఆకుపచ్చ పట్టీలో బ్రిటిషు భారతంలోని 8 ప్రావిన్సులకు గుర్తుగా 8 పద్మాలు ఉన్నాయి. మధ్యనున్న కాషాయ పట్టీలో దేవనాగరి లిపిలో వందేమాతరం రాసి ఉంది. అడుగున ఉన్న పట్టీలో స్థంభానికి దగ్గరగా నెలవంక, రెండో చివర సూర్యుడు ఉన్నాయి. ఈ జండాను భికాజీ కామా, వీర సావర్కార్, శ్యాంజీ కృష్ణ వర్మలు కలిసి తయారు చేసారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, బెర్లిన్ కమిటీలోని భారతీయ విప్లవకారులు దీన్ని స్వీకరించాక, ఈ జండా బెర్లిన్ కమిటీ జండాగా పేరు పొందింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మెసొపొటేమియాలో ఈ జండాను విస్తృతంగా ఉపయోగించారు. గదర్ పార్టీ జండాను కూడా అమెరికాలో భారతీయ చిహ్నంగా కొన్నాళ్ళు ఉపయోగించారు. 1917లో తిలక్, అనీబిసెంట్లు హోంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హోదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార–నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు–ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు. ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు. 1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్లు–దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సికు?లు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఒక యువకుడు జెండా తయారు చేసి గాంధీజీకి ఇచ్చాడు. ఈ కార్యక్రమం 1921లో బెజవాడ (ప్రస్తుతం విజయవాడ)లో జరిగింది. ఇది రెండు రంగులతో తయారు చేయబడింది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు. కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు. ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. తర్వాత 1931 కరాచీ కాంగ్రెస్ సమావేశంలో పై నుంచి కిందకు వరుసగా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో పట్టీలు, మధ్యలో చరఖాతో పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని స్వీకరిస్తూ జాతీయజెండాపై తుది తీర్మానం ఆమోదించబడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.





విజయవాడలో కనకదుర్గమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

## అపత్కకాలంలో ప్రజలకు అండగా ఉండండి. మహేష్ కుమార్ గౌడ్

అపత్కకాలంలో ప్రజలకు అండగా ఉండండి. భారీ వర్షాలతో రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ క్యాడర్ కు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు

ప్రభుత్వం, అధికార యంత్రాంగం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుంది..

రాష్ట్రంలో భారీ వర్షాలతో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రజలు, ప్రధానంగా పిల్లలు, మహిళలు, వృద్దులు వరదలతో చాలా కష్టపడుతున్నారు.

వారికి సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పడికక్కడ ముందుకు వచ్చి మీ వంతు సహాయ సహకారాలు అందించాలి సహాయక చర్యలలో ప్రభుత్వ సిబ్బందికి అండగా నిలవండి..

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజలను వరద బాధితులను ఆదుకోండి.

ముంపునకు గురైన ప్రాంతాలలో పోలీసులు, మునిసిపల్ సిబ్బంది, రెవెన్యూ, హైడ్రా తదితర శాఖలు చేస్తున్న సేవలకు మీ వంతు బాధ్యత గా సహకారం అందించాలి..

ముంపు ప్రాంతాలలో

ప్రజలకు ఏమైనా అవసరాలు ఉంటే మంచినీరు, పాలు, ఆహార పదార్థాలు అందించండి.

## భారీ వర్షాలకు జలమయమైన రెబ్బన ఎన్టీఆర్ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి





రెబ్బెన మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి కాలనీని సందర్శించారు.

అడవిలోని పోడు భూముల నుండి, కాల్వ ముత్తడి నుండి వచ్చిన వరద నీరు పెద్ద కాల్వల ద్వారా వెళ్లలేక, రెబ్బెన సబ్ స్టేషన్ మీదుగా ఎస్సీ కాలనీ వెనుక నుండి ఎన్టీఆర్ కాలనీలోకి ప్రవహించడంతో ఇళు పూర్తిగా నీట మునిగాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద ప్రభావిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వరద నీటితో ఇళ్లలోకి చేరిన బురద, తడిసిన వరి ధాన్యం, ఇతర సామాగ్రిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు.

కాలనీవాసులు ఏటా వర్షాకాలంలో ఇదే సమస్యను ఎదుర్కొంటున్నామని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి వెంటనే స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెబ్బెన ఎమ్మార్వో, ఎస్సై, గ్రామ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే వరద నీటిని మళ్లించడానికి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

ఈ కష్టకాలంలో ప్రజలకు అండగా ఉంటానని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పట్టణ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం చెల్లదన్న సుప్రీం కోర్టు తీర్పు బీజేపీ, కాంగ్రెస్‌లకు చెంపపెట్టు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు

### బీజేపీ, కాంగ్రెస్ లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయి

### రాజ్యాంగ వ్యవస్థల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టుకు శిరస్సు వంచి సలాం – కేటీఆర్



గవర్నర్ కోటా కింద కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన ఇద్దరు ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీ నియామకం చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు అన్నారు. ఈ రెండు ఢిల్లీ పార్టీలు రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయని ఆయన మండిపడ్డారు. బడుగు, బలహీనవర్గాలైన దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ చేసిన సిఫారసును పట్టించుకోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాటి గవర్నర్ చులకనచేశారని కేటీఆర్ విమర్శించారు.

కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టిందని ఆరోపించారు. తమ ప్రభుత్వ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫారసు చేసి తన బీసీ వ్యతిరేక వైఖరిని రేవంత్ రెడ్డి చాటుకున్నాడని మండిపడ్డారు. అయితే బీజేపీ, కాంగ్రెస్ ల చర్యలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పుతో స్పష్టమైందన్నారు కేటీఆర్. దీంతో పాటే బీజేపీ, కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి మరోసారి బట్టబయలైందన్నారు. బీఆర్ఎస్ నామి నేట్ చేసిన బలహీనవర్గాల అభ్యర్థులకు అడ్డుతగిలి, రాజ్యాంగ నియమాలను ఉల్లంఘిం చిన బీజేపీ, కాంగ్రెస్‌లకు రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేదని కేటీఆర్ విమర్శించారు.

అధికారం కోసం ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కిన ఈ పార్టీల అప్రజాస్వామిక విధానాలు ఎంతమాత్రం సాగనివ్వమని సుప్రీంకోర్టు తన తీర్పుతో చాటిచెప్పిందని ఆయన కొనియాడారు. రాజ్యాంగ వ్యవస్థల పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన బీఆర్ఎస్ పక్షాన గౌరవ న్యాయవ్యవస్థకు శిరస్సు వంచి సలాం చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఫ్రీ అడ్మిషన్స్

కర్నూలు, ఆగస్టు 13, విద్యా హక్కు చట్టం కింద ఆంధ్రాలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్ల కేటాయింపు పరిధిని ప్రభుత్వం విస్తరించింది. గతంలో ఒకటో తరగతిలో ఉచిత సీట్లు కేవలం 3 కి.మీ పరిధిలో ఉన్న విద్యార్థులకు మాత్రమే లభించేవి. తాజాగా ప్రభుత్వం ఆ పరిధిని 5 కి.మీ వరకు పెంచింది. దీంతో మరింత మంది పిల్లలు ఉచితంగా చదివే అవకాశం పొందుతున్నారు. ఈ సీట్ల ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుంది. తల్లిదండ్రులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. మిగిలిన సీట్ల భర్తీ కోసం ప్రభుత్వం మూడో నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకటో తరగతిలో 25% సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో ఉన్న కొన్ని షరతులను ఈసారి సడలించారు.సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ లేదా రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేయవచ్చు. అనాథ పిల్లలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, హెచ్ఐవీ బాధితులు, మైనారిటీలు, తక్కువ ఆదాయం గల ఓసీ విద్యార్థులకు ఇది మంచి అవకాశం. సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ/ఐబీ పాఠశాలల్లో చేరాలనుకుంటే.. పుట్టిన తేదీ 2019 ఏప్రిల్ 2 నుంచి 2020 మార్చి 31 మధ్యలో ఉండాలి. రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో చేరాలనుకుంటే.. బర్త్ డేట్ 2019 జూన్ 2 నుంచి 2020 మే 31 మధ్యలో ఉండాలి. బలహీన వర్గాల బీసీ, మైనారిటీ, ఓసీ గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలకు మించకూడదు. పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.1.44 లక్షలకు దాటకూడదు.పాఠశాల ఎంపిక కోసం సచివాలయం, ఎంఈవో ఆఫీసు, మీ సేవ కేంద్రాలు లేదా ఇంటర్నెట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు. మొదట ఒక కి.మీ పరిధిలో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, ఆ తర్వాత 5 కి.మీ పరిధిలో ఉన్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటారు.

# జనచైతన్యంతోనే జవాబుదారీ పాలన

భారత రాజ్యాంగ ప్రవేశిక (పీఠిక)లో, ప్రాథమిక హక్కులలో, ఆదేశిక సూత్రాలలో విద్య, -వైద్యం,- ఆరోగ్యానికి సంబంధించిన రాజ్యంగ రక్షణలు ఉన్నాయి. 1993 సం?లో ఉన్ని క్రిష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీం కోర్టు 14 సంవత్సరాల బాలబాలికలు విద్య పొందటం అనేది భారత రాజ్యాంగంలోని జీవించే హక్కు (21వ, అధికరణం)లో ఇమిడి ఉన్న ప్రాథమిక హక్కుగా పేర్కొన్నది. 86వ రాజ్యాంగ సవరణ చట్టం (2002) ద్వారా విద్యా హక్కును 21 'ఎ' అధికరణంగా ప్రాథమిక హక్కుల జాబితాలో పొందుపరిచారు. ఆదేశిక సూత్రాలలోని 45వ అధికరణం ప్రకారం ఆరు సంవత్సరాలలోపు బాలలకు ప్రారంభ శిశు సంరక్షణ విద్య కల్పించాలి. 350 'ఎ' అధికరణం కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ప్రాథమిక విద్య కోసం కృషిచేయాలని చెబుతుంది. 11వ షెడ్యూల్ వైద్య విద్య, ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యలు, పేదలకు విద్యా సౌకర్యాలు, వృత్తి విద్య శిక్షణల గురించి వివరిస్తుంది. విద్య-, వైద్యం రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలోని అంశాలు. వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేసి అమలు పర్చడానికి వీలుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య-, వైద్య మంత్రిత్వశాఖలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు విద్య-, వైద్య-, ఆరోగ్య సేవలను అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ అంతంత మాత్రంగానే అందుతున్నాయి. సరైన వసతులు లేకపోవడం, కావల్సిన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించకపోవడం, సిబ్బంది కొరత, ఉద్యోగుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి, నిధుల కొరత, తదితర సమస్యలతో ప్రభుత్వ విద్య, -వైద్య రంగాలు/ సంస్థలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయి.

ప్రైవేట్, కార్పొరేట్ రంగంలో బహుళ అంతస్తులలో నడుస్తున్న విద్య-, వైద్యం కోటాను కోట్ల రూపాయలను సంపాదించే అత్యంత లాభసాటి వ్యాపారంగా, మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. కార్పొరేట్ కాసుల వైద్యాన్ని భరించలేని గ్రామీణ ప్రజలు ఏ దిక్కు లేనప్పుడు దేవుడే దిక్కు అన్నట్లు దేవుడి మీద భారం వేసి రోజులు లెక్కపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. నిరక్షరాస్యులైన దళితులు, గిరిజనులు, బహుజనులకు విద్య-, వైద్య సదుపాయాలు అందకపోవడం మూలంగా దేవుడు రోగాలు నయం చేస్తాడని చెబుతున్న మత బోధకుల మాటలకు ఆకర్షితులై ఎక్కువ మంది ప్రజలు మూఢ నమ్మకాలను, అంధవిశ్వాసాలను బలంగా/ గుడ్డిగా నమ్ముతున్నారు. గిరిజన తండాలు, కోయ గూడాలు, గ్రామీణ ప్రాంతాల పేదప్రజలు అనివార్యంగా ఈ రకమైన చర్యల వైపు నెట్టివేయబడుతున్నారు. ఈ పాపం పాలకులదే. విద్య-, వైద్యం-, ఆరోగ్యం ప్రాథమిక హక్కులలో ఒకటైన జీవించే హక్కు (21వ అధికరణం)లో అంతర్భాగమైనప్పటికీ ఆచరణలో రక్షణ కరువైన ప్రాథమిక హక్కుగానే మిగిలిపోతుందనేది నగ్నసత్యం. విద్య-, వైద్యం-, ఆరోగ్యం ప్రాథమిక హక్కులలోనే కాదు మానవ హక్కులలోను అంతర్భాగమే. సుప్రీం కోర్టు అనేక సందర్భాలలో విద్య-, వైద్యాన్ని సేవలుగానే నిర్వహించాలి తప్ప వ్యాపార ధోరణితో నిర్వహించి తద్వారా వచ్చిన లాభాలతో మరో చోట సంస్థలను నిర్వహించరాదని స్పష్టం చేసింది.

కార్పొరేట్ యాజమాన్యాలు విద్య-, వైద్య రంగాలలో పరిధులు, పరిమితులు దాటి, ఎల్లలులేని వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహిస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ చేష్టలుడిగిన ప్రభుత్వాలు ఉద్దేశపూర్వక ఉపేక్షను ప్రదర్శిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట ఊదరగొడుతున్న ప్రభుత్వాలు సంపన్నుల జేబులు నింపడానికి పోటీపడుతున్నాయి. ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యా హక్కు చట్టం (2009) పూర్తిగా లోపభూయిష్టమైనది. ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీన పర్చే విధంగా ఈ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం ప్రకారం మన దేశంలో 6- 14 సంవత్సరాల వరకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యను అందించాలి. దీని ప్రకారం 1 నుండి 8వ తరగతి వరకు మాత్రమే వర్తిస్తుంది. సెకండరీ, మాధ్యమిక, ఉన్నత విద్యను ఈ చట్టం పూర్తిగా వదిలేసింది.

అంతే గాక 1వ తరగతి కన్నా ముందున్న పూర్వ ప్రాథమిక విద్యను కూడా ఈ చట్టంలో పేర్కొన లేదు. ఈ చట్టంలో పేర్కొన్నట్లు 1- 5 తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులు సరైంది కాదు. 1: 30 ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య సరైంది కాదు. 1- 5 తరగతులలో 5 తరగతుల వరకు 18 సబ్జెక్టులు, 40 పీరియడ్లు ప్రతి రోజు నిర్వహించాలి. అంతేగాక పూర్వ ప్రాథమిక విద్య (ఎల్‌కెజి, యుకెజి) నేర్పించాలి. వ్యాయామం, ఆటలు నేర్పించాలి. ఇదంత ఒక్కరో, ఇద్దరో ఉపాధ్యాయులతోని సాధ్యమయ్యే పనికాదు. కనీసం 7 గురు ఉపాధ్యాయులు ఉంటే కానీ సాధ్యం కాదు. ఈ చట్టం ప్రకారం ప్రతి యేటా 25% మంది ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే పేద విద్యార్థులను ప్రైవేటు విద్యా సంస్థలల్లో చేర్పించాల్సి ఉంది. ఇది కనుక అమలైతే నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య సున్నకు చేరుతుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడానికి పాలక వర్గాలకు మార్గం సులువవుతుంది.

ఇదో రకంగా పేద ప్రజలకు విద్యను దూరం చేసే కుట్రలో భాగమే. ఈ చట్ట నిబంధనలతో విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటు రంగాలకు అప్పజెప్పి ప్రభుత్వాలు చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల కాలంలో అధిక ధనార్జన కలిగిన కార్పొరేట్ విద్య-, వైద్య సంస్థల అధిపతులు, ప్రజాప్రతినిధుల రూపంలో చట్టసభలలోకి ప్రవేశించడం, మంత్రి పదవులు చేపట్టడం సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఈ రకమైన పరిణామం రాజ్యంగ స్ఫూర్తిని సమూలంగా దెబ్బతీస్తుంది. ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువలపట్ల ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది. విద్య, వైద్యం, ఆరోగ్యం ప్రజల ప్రాథమిక హక్కుగా శాసనాలు రూపొందించడంలో, వాటిని అమలు పరచడంలో పార్లమెంటు ఆయా రాష్ట్రాల శాసన సభలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం, న్యాయ వ్యవస్థలు నిర్లిప్త వైఖరి అవలంబిస్తూ రాజ్యాంగాన్ని, శాసనాలను రాతలకే పరిమితం చేస్తున్నాయి. శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల ఈ రకమైన వైఖరి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. ప్రాథమిక హక్కుగా పేర్కొంటున్న విద్య, వైద్యం, ఆరోగ్యం అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు చేరేలా ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజాపోరాటాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామికవాదులు, కవులు, కళాకారులు, మేధావులు, పౌర సమాజంపై ఉంది. జనచైతన్యంతోనే జవాబుదారీ పాలన ఏర్పడుతుంది. జవాబుదారీ పాలనలోనే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన, సమానమైన విద్య, వైద్యం, ఆరోగ్యం అందుతుంది.

## పాతరోజులు వచ్చేశాయ్...

### నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న రోజులు మళ్లీ పునరావృతం

### సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర స్థాయిలో మందుల కొరత.

### ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకల సౌకర్యాలతో ప్రభుత్వ వైద్యశాలలు బలోపేతమయ్యాయి, 'నేను పోత బిడ్డో సర్కారు దవాఖానకు' అనేలా వైద్యులు, మందుల కొరత లేకుండా అత్యాధునిక వసతులతో పేద ప్రజలకు వైద్యం అందించాయి,కానీ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల

జిల్లా లోని సర్కారు దవాఖానల్లో అనేక సమస్యలు తిష్టవేశాయి,రోగులకు సరిపడా మందులు అందించలేని స్థితి చేరుకున్నాయి,విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్లు అరకొరగా మందులు రాసి పంపిస్తున్నారు. వీటిలో కొన్ని రకాల మందులు దవాఖానలో లభిస్తుండగా, మరికొన్ని ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సి వస్తుందని రోగులు వాపోతున్నారు,జ్వరం, తల తిప్పుతుందని దవాఖానకు వస్తే డాక్టర్ నాలుగు రకాల మందులు రాస్తే ఇక్కడికి వస్తే ఒక్కటే రకం గోళీలు ఉన్నాయని మిగితావి బయట కొనుక్కోవాలని అంటున్నారని అధికారులేమో దవాఖానలో అన్ని పరీక్షలు చేస్తరు, మందులు ఉన్నయని అంటుంటే ఇక్కడ మాత్రం ఏం లేదు. రోటీన్‌గా ఉండే మందులు కూడా దొరుకుతలేవు పూర్తి స్థాయిలో మందులను అందుబాటులోకి తేవాలి అని అన్నారు.

## తెలంగాణలో త్వరలో టూరిస్ట్ పోలీస్:

### డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ మరియు పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి శ్రీ మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలి దశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ బి2 ఐజిపి శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ శ్రీ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి శ్రీమతి ఇందిర, ఏఐజి శ్రీ రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

## 600 కోట్ల 'గుడ్ల సరఫరా కుంభకోణం' ఆరోపణలను

## కొట్టి పారేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్



రాష్ట్రంలోని సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కోసం గుడ్ల కొనుగోలు వ్యవహారంలో ?600 కోట్ల కుంభకోణం జరిగిందని వస్తున్న ఆరోపణలను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా నిరాధారమని మంత్రి అట్లూరి లక్ష్మణ్ గారు కొట్టిపారేశారు . "ఈ ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధం, రాజకీయ ప్రేరేపితమైనవి, ప్రభుత్వ ఉత్తర్వుల ఉద్దేశాన్ని తప్పుగా అర్థం చేసుకున్నవే" అని స్పష్టం చేశారు. జూలై 8, 2025న జారీ చేసిన జి.ఓ.ఎం.సి. 17 కింద పెద్ద కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధానం తీసుకొచ్చారని వచ్చిన వార్తలు వాస్తవం కాదని స్పష్టం చేశారు. జి.ఓ.ఎం.సి. 16 మరియు జి.ఓ.ఎం.సి. 17 మధ్య ఉన్న తేడాను ఉద్దేశపూర్వకంగా కలగలిపి ప్రచారం చేస్తున్నారని మంత్రిగారు ఖండించారు

జి.ఓ.ఎం.సి. 17 %-% నేపథ్యం:

ఈ ఉత్తర్వు మేరకు రాష్ట్రం ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ (%ూవీఖ%)ను ఏర్పాటుచేసింది. దీని ప్రధాన లక్ష్యం రాష్ట్రంలోని సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కోసం ఏకరీతి, పారదర్శకమైన టెండర్ విధానం ద్వారా ఆహార పదార్థాల సరఫరా చేయించడం. సుమారు 6.49 లక్షల మంది విద్యార్థులకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (%చీ×చీ%) మార్గదర్శకాల ప్రకారం నాణ్యమైన, సకాలంలో, నాణ్యమైన బలవర్ధకమైన భోజనం అందించడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

ప్రధాన లక్ష్యాలు

జిల్లావ్యాప్తంగా ఏకరీతి రేటు విధానం అమలు.

పోషకాహారం, పరిశుభ్రమైన భోజనం, ఫుడ్ పాయిజన్ ఘటనలు నివారణ.

మండల మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలకు అవకాశాలు కల్పించడం.

జిల్లాలోని బహుళ విద్యాసంస్థలకు ఒకే ఏజెన్సీ టెండర్ వేసే సౌకర్యం కల్పించడం.

గుడ్ల సరఫరా ఆరోపణలపై స్పష్టత

జి.ఓ. 17లో పెద్ద కాంట్రాక్టర్లకు ప్రాధాన్యం ఇచ్చే నిబంధన ఏదీ లేదని తెలిపారు . గుడ్లు తప్పనిసరిగా %ూా+హీూ=ఖ% ప్రమాణాలు కలిగిన మధ్య తరహా (45%-%52 (గ్రా.) సైజులో ఉండాలని షరతు. ఇది %చీ×చీ% ప్రమాణాల ప్రకారం పెద్ద గుడ్ల (50%-%60 (గ్రా.) పరిధిలోనూ సరిపోతుందన్నారు.

గత విధానంలోని లోపాలు

పరిశీలనలో పాత విధానంలో ఈ లోపాలు బయటపడ్డాయనీ తెలిపారు.

కొంతమంది స్థానిక కాంట్రాక్టర్ల ద్వారా నాణ్యతలేని, తక్కువ పరిమాణంలో సరఫరా.

కాంట్రాక్టర్లు%-%ప్రిన్సిపల్స్ కుమ్మక్కు

పరిశుభ్రత లేని వంటశాలలు, సిబ్బంది కొరత.

వీటిని అధిగమించేందుకు కొత్త మార్గదర్శకాల ద్వారా పరిష్కారం చూపాలని నిర్ణయించామన్నారు

1. జిల్లా/మండల స్థాయిలో ఏకరీతి రేటు ద్వారా కూరగాయలు, మాంసం, గుడ్లు తదితర సరఫరా.
2. సమీప మండలాలను ఒకే సరఫరాదారునికి కేటాయించడం ద్వారా ఆలస్యం లేదా డిలే కాకుండా ఉండేలా తగిన చర్యలు.
3. అర్హత కలిగిన వారందరికీ టెండర్‌లో సమాన అవకాశాలు ఉంటాయి.

ప్రభుత్వ ఉద్దేశం

"ఇది ఉద్యోగ కల్పన పథకం కాదు. పిల్లల ఆరోగ్య రక్షణే లక్ష్యం. అర్హత ఉన్న ఎవరైనా టెండర్‌లో పాల్గొనవచ్చు. ఈ విధానం పారదర్శకంగా ఉంటుంది" అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్. గారు స్పష్టం చేశారు.

పరిశుభ్రత, పోషకాహార ప్రమాణాల అమలు కోసం ప్రత్యేక తనిఖీ కమిటీని ప్రభుత్వం నియమించింది.

"?600 కోట్ల గుడ్ల కుంభకోణం" ఆరోపణలు నిరాధారమని, తప్పుదోవ పట్టించేవని ధ్వజమెత్తారు.. సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి చిన్నారికి సురక్షిత, పోషకాహారం అందించడమే జి.ఓ. 17 లక్ష్యమని స్పష్టం మంత్రి స్పష్టం చేశారు.

## అనకాపల్లి జిల్లాలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం.

అనకాపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. ఎస్.రాయవరం మండలం, గోకులపాడు వద్ద జాతీయరహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగివున్న చెత్త రిక్షాను, కూరగాయల ఆటో ను అంబులెన్స్ ఢీకొంది. ఘటనలో ఆటో నుజ్జు నుజ్జు అయింది. రిక్షా వాల్లు ఇద్దరికి స్వల్పగాయలు అయ్యాయి. ఆటో డ్రైవర్ కు తీవ్రగాయాలు కావడంతో ,ఆస్పత్రికి తరలించారు. అంబులెన్స్ చెన్నై నుండి కోల్ కత్తా కు డెడ్ బాడీ తో వెళుతుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ వర్ష సూచన?

### ప్రజలు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ సూచన

ములుగు జిల్లా లోని ప్రజలు వచ్చే నాలుగు రోజులు అధిక వర్షాలు పడుతాయి. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ టి. ఎస్. దివాకర్ ములుగు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు పూరీ గుడిసెలో ఉండరాదని ప్రభుత్వము ఏర్పాటు చేసినా సహాయక కేంద్రం లో ఉండాలని అలాగే చెరువులు కాడికి అలాగే చేపల వేటకు వెళ్లరాదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర్ ములుగు జిల్లా ప్రజలను కోరారు

# కోదండరామ్, ఆలీఖాన్ ఎమ్మెల్సీల నియామకాలపై సుప్రీంకోర్టు స్టే



హైదరాబాద్, ఆగస్టు 13 గవర్నర్? కోటా ఎమ్మెల్సీ సీట్లపైసుప్రీంకోర్టుతీర్పుప్రమాణస్వీకారాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు

కోదండరామ్, అమీర్? ఆలీఖాన్?లకు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. వీరిద్దరి? ఎమ్మెల్సీల నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. నియామకాలను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీలుగా వారి ప్రమాణస్వీకారాన్ని తప్పుబట్టింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణ స్వీకారం చేయడం తప్పని వెల్లడించింది. వీరి నియామకాలపై బీఆర్?ఎస్ నేతలు దాసోజ్? శ్రవణ్?, సత్యనారాయణ పిటిషన్ దాఖలు చేశారు.గత బీఆర్?ఎస్ ప్రభుత్వంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్?, సత్యనారాయణను ప్రతిపాదించగా అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. కాగా 2024 జనవరి 13న కాంగ్రెస్? ప్రభుత్వం కోదండరామ్?, అమీర్? ఆలీఖాన్ పేర్లను ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలకు పంపగా గవర్నర్ వాటిని ఆమోదించారు. గవర్నర్? నిర్ణయంపై దాసోజ్? శ్రవణ్?, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. మరోసారి కోదండరామ్, అలీఖాన్ పేర్లను గవర్నర్?కు పంపగా ఆమోదించడతో వారు ఎమ్మెల్సీలుగా నియమితులైయ్యారు. గవర్నర్ నిర్ణయంపై శ్రవణ్, సత్యనారాయణ ఆగస్టు 4న సుప్రీంకోర్టుకు వెళ్లారు. గవర్నర్? కార్యాలయం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు కోదండరామ్?, అమీర్ ఆలీఖాన్ ప్రమాణాస్వీకారాన్ని తప్పుబట్టింది.మధ్యంతర ఉత్తర్వులను సవరించిన సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని తప్పుబట్టింది. దానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తామని జస్టిస్? విక్రమ్?నాథ్?, జస్టిస్? సందీప్? మెహతా ధర్మాసనం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుపై బీఆర్?ఎస్ నేత దాసోజ్ శ్రవణ్ స్పందించారు. గతంలో ఇచ్చిన ఆదేశాలను సవరిస్తున్నట్టు సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. వ్యక్తులకు లాభం జరగడం ప్రధానం కాదన్న ఆయన, వ్యవస్థకు లాభం జరగాలని చెప్పారు.

# 17 తర్వాత డీఎస్సీ సర్టిఫికెట్లు

నెల్లూరు, ఆగస్టు 13,ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాయి. క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ స్టాటస్ ఏంటో? జిల్లాలో, జోన్‌లో తామ ర్యాంకు ఎంతో ఉద్యోగం వస్తుందో రాదో అన్న చర్చ నడుస్తోంది. జిల్లా ఆయా సబ్జెక్టుల్లో టాప్ మార్కులు ఎన్ని కటాఫ్ ఎంత ఉండొచ్చు అనే వివరాలపై ఆరా తీస్తున్నారు. స్కోర్ కార్డును అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టిన అధికారులు మరో రెండు రోజుల్లో మెరిట్ లిస్ట్ విడుదల చేసేందుకు అవకాశం ఉంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఎప్పటి నుంచి ఉంటుందో అనే విషయాలపై చర్చించుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ అనేది జిల్లా స్థాయి, జోన్ స్థాయి అభ్యర్థుల కోసం నిర్వహించే పరీక్ష. ఉద్యోగాల నియామకం జిల్లాల వారీగా, జోన్‌ల వారీగా భర్తీ చేస్తారు. ఇదే విషయం నోటిఫికేషన్ టైంలోనే వెల్లడించారు. ఏ జిల్లాకు ఏ సబ్జెక్ట్ ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయ. ఏ జోన్‌లో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో స్పష్టంగా తెలియజేశారు. ఏ కేటగిరికి ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయి. నాన్ లోకల్ అభ్యర్థులకు ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో కూడా ముందే లెక్కలు వేసి చెప్పేశారు.సాధారణంగా పరీక్ష తర్వాత జరిగే ప్రక్రియ నోటిఫికేషన్ టైంలోనే జరిగిపోయినందున మెరిట్ జాబితా తయారు చేయడం పెద్ద సమస్యగా ఉండదు. న్యాయపరమైన చిక్కులు కూడా ఉండేందుకు అవకాశమే లేదు. కాబట్టి జిల్లా స్థాయి అధికారులు ఈ పని మీదే ఉన్నారు.టెట్ మార్కుల్లో మార్పులు చేర్పులకు అవకాశం ఇచ్చారు. ఇలా చేయడం ఇదే తొలిసారి. చాలా మంది టెట్ మార్కులు తప్పుగా వేశారని గుర్తించిన అధికారులు స్కోర్ కార్డు ప్రకటించిన తర్వాత కూడా టెట్ మార్కులు సవరణకు అవకాశం ఇచ్చారు. దీని కారణంగా ఫైనల్ స్కోర్‌లో మార్పులు జరగొచ్చు.ఇప్పుడు టెట్‌లో క్వాలిఫై కాని అభ్యర్థులు కూడా టెట్ క్వాలిఫై అయినట్టు చెప్పుకొని పరీక్షలు రాశారు. కొందరు తప్పుగా మార్కులు నమోదు చేశారు. వీళ్లందరికి మరో అవకాశం ఇచ్చేందుకు టెట్ మార్కులు ఎడిట్ ఆప్షన్ ఇచ్చారుతప్పులు సవరించుకోవడానికి గడువు ఇచ్చినందుకున ఆ తర్వాతే మెరిట్ లిస్ట్‌ను తయారు చేస్తారు. తప్పులు కరెక్షన్ చేసిన తర్వాత జిల్లా, జోనల్ స్థాయి మెరిట్ జాబితాను సిద్ధం చేస్తారు. అనంతరం వాటిని వెబ్‌సైట్‌లో పెట్టనున్నారు. అనంతరం ఆగస్టు 17 తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు సమయం కేటాయిస్తారు.సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన తర్వాత ఉద్యోగాలు వచ్చిన వారి పూర్తి జాబితాను అధికారులు వెబ్‌సైట్‌లో పెట్టనున్నారు. అలా ఫైనల్ లిస్ట్‌లో పేర్లు ఉన్న వాళ్లు కౌన్సెలింగ్ నిర్వహించి స్కూల్స్ ఎంచుకునే అవకాశం కల్పిస్తారు. ఆ ప్రక్రియ పూర్తి అయన తర్వాత వాళ్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వనున్నారు. ఇది ఆగస్టు చివరి వారాంతానికి పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా 17 నాటికి అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తామని అన్నారు కానీ అది ఇప్పుడు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.

# అగ్రదేశాల్లో భారత్ భయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13,భారత్.. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటి. జీడీపీ పరంగా ఇండియా ప్రస్తుతం ఐదో స్థానానికి చేరింది. పదేళ్లలో ఐదు స్థానాలు ఎగబాకింది. ఇటీవలే జపాన్‌ను కూడా వెనక్కు నెట్టి నాలుగో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. 4.19 ట్రిలియన్ డాలర్ల నామినల్ జీడీపీతో ఈ స్థానం సంపాదించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం, 2028 నాటికి భారతదేశం జర్మనీని అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుంది. ఈ ఎదుగుదలే ప్రపంచ దేశాలకు కటగింపుగా మారింది. భారత్ ఎదుగుదలను ఓర్వలేకపోతున్నాయి. అమెరికాకు అయితే మన ఎదుగుదల అస్సలు మింగుడు పడడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే అమెరికాలో భారత్అంటే వణుకు మొదలైంది.ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో యునైటెడ్ స్టేట్స్ 30.51 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో మొదటి స్థానంలో ఉంది, ఆ తర్వాత చైనా 19.23 ట్రిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచింది. జర్మనీ (4.74 ట్రిలియన్ డాలర్లు), భారతదేశం (4.19 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.19 ట్రిలియన్ డాలర్లు) తదుపరి స్థానాల్లో ఉన్నాయి. యూకే 3.84 ట్రిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 3.21 ట్రిలియన్ డాలర్లు, ఇటలీ 2.42 ట్రిలియన్ డాలర్లు, కెనడా 2.23 ట్రిలియన్ డాలర్లు, బ్రెజిల్ 2.13 ట్రిలియన్ డాలర్లతో తర్వాతి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్‌లు దేశాల ఆర్థిక బలాన్ని, వృద్ధి సామర్థ్యాన్ని సూచిస్తాయి.2025లో భారతదేశం 4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా జపాన్‌తో సమానంగా నాల్గవ స్థానంలో నిలిచింది. వ్యవసాయం, టెక్నాలజీ సేవలు, చేనేత పరిశ్రమ, వ్యాపార ఔట్‌సోర్సింగ్ వంటి రంగాలు భారతదేశ ఆర్థిక ప్రగతికి దోహదపడ్డాయి. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, 2024?25, 2025?26లో భారతదేశ జీడీపీ వృద్ధి రేటు 6.2%గా ఉంటుంది, ఇది ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగవంతమైంది.ఇదిలా ఉంటే.. భారతదేశం నాల్గవ స్థానంలో ఉన్నప్పటికీ, తలసరి ఆదాయం 2,880 డాలర్లు (సుమారు రూ. 2.4 లక్షలు)గా ఉంది, ఇది జపాన్ (33,960 డాలర్లు)తో పోలిస్తే గణనీయంగా తక్కువ. అయితే, గత దశాబ్దంలో తలసరి ఆదాయం 188% పెరిగింది, 2015లో రూ. 86,647 నుంచి 2025లో రూ. 2.4 లక్షలకు చేరుకుంది. జనాభా వృద్ధి, ఉపాధి డిమాండ్, ఆర్థిక సంస్కరణలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి.గత 10 సంవత్సరాలలో భారతదేశ జీడీపీ వృద్ధి రేటు హెచ్చుతగ్గులను చవిచూసింది. 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో ?6.6% వృద్ధి రేటు నమోదైనప్పటికీ, 2021లో 8.68%కి గణనీయంగా పుంజుకుంది. 2023, 2024లో 8.2% వృద్ధి రేటుతో భారతదేశం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచింది.

? 2013: 6.39%
? 2014: 7.41%
? 2015: 8.00%
? 2016: 8.26%
? 2017: 6.80%
? 2018: 6.45%
? 2019: 3.74%
? 2020: ?6.60%
? 2021: 8.68%
? 2022: 7.00%
? 2023: 8.20%
? 2024: 8.20%

వృద్ధి రేటు నమోదైంది.

భారతదేశం 2027 నాటికి ?5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2028 నాటికి జర్మనీని అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుంది. ప్రభుత్వ సంస్కరణలు, శ్రామిక, వ్యాపార సౌలభ్యం, పెరుగుతున్న వినియోగం, పెట్టుబడులు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.భారత దేశ అభివృద్ధి వేగం.. ఇప్పుడు ప్రపంచంలోని సంపన్న దేశాలకు మింగుడు పడడం లేదు. అందుకే మనను తొక్కేయాలని చూస్తున్నాయ. రష్యా ఒక్కటే మనకు మద్దతుగా నిలుస్తోంది. ఇక అమెరికాకు నంబర్ స్థానానికి ముప్పు వస్తుందనే భయం నెలకొంది. అందుకే డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు భారత్‌ను చూసి జంకుతున్నారు. ఈ క్రమంలోనే మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా టారిఫ్‌లు విధిస్తున్నారు.

# ఆశా కార్యకర్తలకు గుడ్ న్యూస్

ఏలూరు, ఆగస్టు 13, ఆశా కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు వినిపించింది. ఆశా కార్యకర్తలకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది. మొదటి రెండు ప్రసవాలకు ఇది వర్తించనుంది. అలాగే గ్రాట్యుటీ కింద రూ.1.50 లక్షలు వరకూ ఇవ్వాలని నిర్ణయించింది. ఆశా కార్యకర్త పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మార్చి నెలలో ఆరోగ్యశాఖపై జరిగిన సమీక్షలో సీఎం చంద్రబాబు ఈ మూడు నిర్ణయాలకు ఆమోదం తెలపగా.. ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.ఆగస్ట్ 15 సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఏకంగా మూడు శుభవార్తలు చెప్పింది. ఆశా కార్యకర్తల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను తాజాగా జారీ చేశారు. ఆశా కార్యకర్తల ప్రసూతి సెలవుల విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆశా కార్యకర్తలు అందరికీ మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే ఆశా వర్కర్ల పదవీ విరమణ వయసును 62 ఏళ్లుగా నిర్ణయించారు. వీటితో పాటుగా ఆశా కార్యకర్తల గ్రాట్యూటీ విషయంలోనూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సర్వీస్ పూర్తైన ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనంలో 50 శాతం అంటే 5,000 చెల్లిస్తారు..గరిష్టంగా మొత్తం రూ.1,50,000 వరకు ఇస్తారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎం.టీ. కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు 2024 ఏపీ ఎన్నికల సందర్భంగా ఆశా కార్యకర్తలకు మిగతా ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే గ్రాట్యుటీ, ఉద్యోగ విరమణ వయసు పెంపుపైనా వారికి హామీలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మార్చి నెలలో ఆరోగ్య శాఖపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు వీటిపై నిర్ణయం తీసుకున్నా?రు.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సుమారుగా 42,752 మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 37 వేల మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తూ ఉంటే.. పట్టణ ప్రాంతాల్లో 5,735 మంది ప్రజలకు సేవలందిస్తున్నారు. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో ఆశా కార్యకర్తలదే కీలక పాత్రఅయితే ప్రజారోగ్య సంరక్షణలో కీలకంగా ఉండే ఆశా వర్కర్లకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.10000 చొప్పున వేతనం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వం అందించే గౌరవ వేతనాలు తప్ప వారికి అదనపు ఆర్థిక ప్రయోజనాలు లేవు. ఈ నేపథ్యంలోనే ఆశా కార్యకర్తగా 30 ఏళ్లపాటు సేవలు అందించిన వారికి గ్రాట్యుటీ కింద రూ.1.50 లక్షలు వరకూ చెల్లించేందుకు మార్చి నెలలోనే సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు.అలాగే ఆశా కార్యకర్తలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. తొలి కాన్పు సమయంలో మూడు నెలలు, రెండో కాన్పు సమయంలో మరో మూడు నెలలు వేతనంతో కూడిన ప్రసూతి సెలువులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. ఇక ఆశా వర్కర్ల ఉద్యోగ విరమణ వయసును కూడా 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ అప్పట్లో నిర్ణయించారు. ఈ మూడు నిర్ణయాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం నుంచి తాజాగా ఉత్తర్వులు విడుదల అయ్యాయి.

# శ్రావణమాసంలో పెరిగిన చికెన్, మటన్ ధరలు

విశాఖపట్టణం, ఆగస్టు 13, ఆంధ్రప్రదేశ్‌లో శ్రావణమాస శోభ కనిపిస్తోంది.. మహిళలు పూజల్లో, వరలక్ష్మి వ్రతాల్లో బిజీగా ఉన్నారు. అయితే ఆనవాయితీ ప్రకారం శ్రావణమాసంలో చికెన్ రేట్లు, గుడ్ల రేట్లు తగ్గాలి.. కానీ ఈసారి విచిత్రంగా ధరలు పెరిగాయి. ఏపీలోని పలు జిల్లాల్లో చికెన్ ధరలు గత శ్రావణ మాసంతో పోలిస్తే పెరిగాయట. ఫారం దగ్గర కిలో కోడి మాంసం ధర మాత్రం రూ.220కి చేరింది. రెండు వారాల కిందట ఈ ధర రూ.170 మాత్రమే ఉందంటున్నారు. శ్రావణమాసంలో కోళ్లను మాంసం కోసం అమ్మడంతో గుడ్ల ఉత్పత్తి మరింత తగ్గింది.. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల కోళ్లు తక్కువ గుడ్లు పెడుతున్నాయి. శ్రావణ మాసంలో రేట్లు పెరగడానికి.. ఉత్పత్తి తగ్గడానికి తోడు రాష్ట్రంలో శుభకార్యాలు ఉండటమే కారణం అంటున్నారు.ఇక కోడిగుడ్ల విషయానికి వస్తే.. ఫారం దగ్గర గుడ్డు ధర రూ.5.10కి చేరింది. అయితే ఈ నెల మొదట్లో దీని ధర రూ.4.60గా ఉంది అంటున్నారు. ఇక షాపుల విషయానికి వస్తే.. గుడ్డు రూ.6.50 నుంచి రూ.7 వరకు అమ్ముతున్నారు. గుడ్ల ఉత్పత్తి తగ్గడం వల్ల ధరలు పెరిగాయని రైతులు అంటున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండటం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం అంటున్నారు. గుడ్ల ధరలు పెరుగుతుండటంతో రైతులు కోళ్లను అమ్మడానికి ఇష్టపడటం లేదు. తూర్పుగోదావరి జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు గుడ్లు, మాంసం ఎగుమతి అవుతాయి. గతంలో రోజుకు కోటి గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. కానీ ఇప్పుడు ఫారాలు తగ్గడంతో 80 లక్షల గుడ్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయివీటికి తోడు కోళ్ల పరిశ్రమకు దాణా ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోందట. నెల రోజుల క్రితం రూ.30 ఉన్న సోయా ధర ఇప్పుడు రూ.42 దాటింది అంటున్నారు. మొక్కజొన్న, వరినూక ధరలు కూడా పెరిగాయి.. ఇథనాల్ పరిశ్రమల్లో వీటి వాడకం పెరగడంతో ఈ పరిస్థితి వచ్చింది అంటున్నారు. కోళ్లు, చేపలు, పశువుల దాణా ధరలు పెరిగాయి.. మొక్కజొన్న, వరి ధాన్యం ఎగుమతి అవుతాయనే వార్తలు పరిశ్రమను కలవరపెడుతున్నాయట. మొత్తం మీద శ్రాణ మాసంలో ఏపీలో చికెన్, గుడ్ల ధరలు పెరగడం ఆసక్తికరంగా మారింది.

# కొత్తగా సుధార్ మార్ట్ లు

విశాఖపట్టణం, ఆగస్టు 13, ఏపీ ప్రభుత్వంవినూత్న నిర్ణయాలు తీసుకుంటోంది. దాదాపు అన్ని శాఖల పరిధిలో స్వతంత్ర నిర్ణయాలు ఉంటున్నాయి. అందులో భాగంగా జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో సుధార్ మార్టులు ఏర్పాటు అవుతున్నాయి. విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీల జీవితాల్లో మార్పు కోసం జైళ్ల శాఖ వీటిని ఏర్పాటు చేస్తోంది. అక్కడ ఖైదీలు తయారు చేసిన వస్తువులు, కూరగాయలు తక్కువ ధరకి లభిస్తాయి. దుప్పట్లు, బెడ్ షీట్లు, బ్లీచింగ్ పౌడర్, కేకులు, కూరగాయలు వంటివి మార్కెట్ ధర కంటే తక్కువకు అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ మార్టుల ద్వారా లభించే డబ్బును ఖైదీల సంక్షేమానికి ఉపయోగిస్తారు. సుధార్ మార్టుగా పిలిచే.. ఈ దుకాణాల్లో కూరగాయల నుంచి కేకుల వరకు? దుప్పట్ల నుంచి బ్లీచింగ్ పౌడర్ వరకు చాలా తక్కువ ధరకే విక్రయిస్తారు. ఏపీ జైళ్ల శాఖ తీసుకున్న ఈ నిర్ణయం మంచి ఫలితాలు ఇస్తోందివిశాఖలోని సెంట్రల్ జైల్లో ఖైదీల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు జైళ్ల శాఖ అడుగులు వేస్తోంది. శిక్ష పడిన ఖైదీలకు వృత్తి విద్యలో శిక్షణ ఇస్తున్నారు. వారు తయారు చేసిన వస్తువులు, పండించిన కూరగాయలను, పండ్లను, జైలు అవసరాలకు వాడుతున్నారు. మిగిలిన వాటిని సుధార్ మార్ట్ ద్వారా తక్కువ ధరలకు స్థానికులకు అందిస్తున్నారు. ఖైదీలలో మార్పులు తెచ్చేందుకు జైళ్లలో వారితో అనేక రకాల పనులు చేయిస్తుంటారు. స్వయం ఉపాధికి శిక్షణ కూడా ఇస్తుంటారు. ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో వివిధ వస్తువుల తయారీలో ఖైదీలకు శిక్షణ ఇస్తుండడం విశేషం. కంప్యూటర్ శిక్షణతో పాటు వాహనాల మెకానిక్, వెల్డింగ్ వంటి కోర్సుల్లో కూడా శిక్షణ ఇస్తున్నారు. చదువుకోవాలనే వారికి దూరవిద్య ద్వారా పరీక్షలు రాయిస్తున్నారు. శిక్షాకాలం వృథా కాకుండా.. వారి జైలు విడుదల తరువాత కూడా జీవితం సాఫీగా సాగేలా ప్రణాళిక రూపొందించారు విశాఖ సెంట్రల్ జైలు అధికారులు. అయితే ఇప్పటికే జైల్లో శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు కూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకొచ్చేందుకు ఇలా సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళుతున్నారు. అందులో భాగంగానే ఈ సరికొత్త మార్టులు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తాజా కూరగాయలతో పాటు అన్ని రకాల వస్తువులు ఇక్కడ దొరుకుతున్నాయి. దీంతో నగరవాసులు ఎక్కువగా ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. జైళ్ల శాఖ అధికారుల ఆలోచనను అభినందిస్తున్నారు.అయితే ఇక్కడ తాజా కూరగాయలు ఎక్కువగా లభిస్తుండడంతో జనాలు ఎగబడుతున్నారు. పైగా బయట మార్కెట్ ధర కంటే తక్కువగా లభిస్తున్నాయి ఇక్కడ. రసాయనాల ప్రమేయం లేకుండా ఖైదీలు కూరగాయలు పండిస్తుంటారు. అలా వారు పండించిన ఆకుకూరలు, వంగ కాకర, ఆనప, టమోటా, ఆగాకర, దొండకాయ, బెండకాయ, మునగ కాడలు, క్యారెట్, బీట్రూట్, చిక్కుడుకాయ, బీరకాయ, పొట్లకాయ, ముల్లంగి మొదలైన వాటిని విక్రయిస్తున్నారు. అయితే విశాఖ లాంటి నగరంలో రైతు బజార్లు అందుబాటులోకి వచ్చినా అవి చాలడం లేదు. అయితే ఈ సుధార్ మార్టుల్లో తాజా కూరగాయలు లభిస్తుండడం.. బయట ధర కంటే తక్కువగా ఉండడంతో ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

# వీధి కుక్కల్ని తరలించడం సాధ్యమా

న్యూఢిల్లీ, ఆగస్టు 13, (న్యూస్ పల్స్) దేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ. ఢిల్లీ ఔఅఖీ పరిధిలో వీధికుక్కలను 8 వారాల్లో షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పలువురు సెలబ్రిటీలు ఈ వ్యవహారంపై స్పందిస్తున్నారు. రాహుల్, ప్రియాంకతో పాటు మేనకాగాంధీ ఈ వ్యవహారంపై స్పందించారు. వీధి కుక్కలను షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దశాబ్దాల మానవీయ విలువల నుంచి ఇది వెనకడుగని సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. ఈ నోరులేని జీవాలను తుడిచిపెట్టేయాల్సి రావడం సమస్యకు పరిష్కారం కాదని రాహుల్ అన్నారు.వాస్తవానికి కుక్కకాటు ఒక జాతీయ సమస్యగా మారింది. దీంతో ఢిల్లీకి సంబంధించి కీలక ఆదేశాలిచ్చింది అత్యున్నత న్యాయస్థానం. రేబిస్ వ్యాధితో మరణాల సంఖ్య పెరగడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని హుకుం జారీ చేసింది. కుక్కల తరలింపును అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే, ఎవరిపైనైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.సుప్రీంకోర్టు జంతుప్రేమికులకు చురకలంటించింది. ఆదేశాలకు వ్యతిరేకంగా మాట్లాడేవాళ్ల పిటిషన్లను విచారించబోమని కోర్టు స్పష్టం చేసింది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించక తప్పదన్నది ఆదేశాల సారాంశం. వీధికుక్కల తరలింపు ప్రదేశాన్ని కూడా గుర్తించామన్న సొలిసిటర్ జనరల్, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ తెచ్చుకోవడంతో షెల్టర్ పనులు ఆగిపోయాయి అన్నారు. రేబీస్ తో పోయిన ప్రాణాల్ని తిరిగి తీసుకొస్తారా? అని జంతు ప్రేమికుల్ని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా నో చెప్పింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఆరునెలల్లోనే ఢిల్లీలో 35 వేల మంది కుక్కకాటుతో ఆస్పత్రిపాలయ్యారు. అందుకే, సుప్రీంకోర్టు సీరియస్ యాక్షన్‌కు ఆదేశిస్తూ తీర్పునిచ్చింది.

# మోడీ తర్వాత ఎవరు...

గడిచిన 11 ఏళ్లలో బీజేపీ దేశంలో గతంలో ఎన్నడూ లేనంతం బలంగా మారింది. దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో సొంతంగా అధికారంలో ఉంది. మిత్రపక్షాల మద్దతుతో మరికొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఇక కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మూడోసారి మెజారిటీ రాకపోయినా.. అధికారం మాత్రం చేజిక్కించుకుంది. దీనికి కారణం మోదీ మేనియా.. ఇది ఎవరూ కాదనలేరు. మోదీ కారణంగానే బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారం చేపట్టింది. కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టించింది. అయితే ఆర్ఎస్ఎస్ 75 ఏళ్లు దాటినవారు రాజకీయాల్లో రిటైర్ కావాలంటోంది. మోదీకి సెప్టెంబర్‌తో 75 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈనేపథ్యంలో మోదీ తర్వాత ఎవరు అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది. 75 ఏళ్లు తప్పనిసరి కాదని బీజేపీ అంటోంది. విపక్షాలు మాత్రం ఆర్ఎస్ఎస్ నిబంధనలు గుర్తు చేస్తున్నాయి. కౌటిల్యుడు చెప్పినట్లు, ఒక వ్యవస్థ బలంగా ఉండాలంటే, ఒక నాయకుడి అనుపస్థితిలోనూ అది సమర్థవంతంగా నడవాలి. ఈ విషయంలో బీజేపీ సిద్ధంగా ఉందా? విపక్షాల్లో మోదీకి సమానమైన నాయకుడు ఉన్నాడా?నరేంద్ర మోదీ దేశవ్యాప్త ఆకర్షణ, రాజకీయ వ్యూహం, జనసామాన్యంతో సంబంధం కలిగి ఉండే సామర్థ్యం వంటి లక్షణాలతో బీజేపీకి తిరుగులేని నాయకుడిగా నిలిచారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన నాయకత్వం బీజేపీకి అఖండ విజయాలను అందించింది. అయితే, బీజేపీలో మోదీ స్థాయి నాయకత్వాన్ని అందించగల నేతలు లేరనే వాదన బలంగా వినిపిస్తోంది. అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్, నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్ వంటి నాయకులు ఉన్నప్పటికీ, వారెవరూ మోదీ జాతీయ ఆకర్షణ లేదా ఓటర్లను ఏకతాటిపైకి తీసుకురాగల సామర్థ్యం కలిగి లేరని విశ్లేషకులు భావిస్తున్నారు. అమిత్ షా రాజకీయ వ్యూహకర్తగా బలమైన నాయకుడు, కానీ మోదీ స్థాయి జనాదరణ లేదు. యోగి ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్‌లో బలమైన నాయకుడు, కానీ జాతీయ స్థాయిలో ఆయన ప్రభావం పరిమితం. నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్ సీనియర్ నాయకులైనప్పటికీ, వారు జాతీయ నాయకత్వానికి అవసరమైన ఆకర్షణను ప్రదర్శించలేకపోతున్నారు. మోదీ నాయకత్వం బీజేపీని ఒక వ్యక్తి కేంద్రీకృత పార్టీగా మార్చిందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చెప్పినట్లు, "మోదీ లేకపోతే బీజేపీకి 150 సీట్లు కూడా రావు" అనే వ్యాఖ్య ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. బీజేపీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పటికీ, మోదీ స్థాయి నాయకుడు లేకపోతే ఆ పార్టీ ఓటర్లను ఆకర్షించడంలో సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.విపక్షాల్లోనూ మోదీకి సమానమైన జాతీయ నాయకుడు కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ప్రాజెక్ట్ చేస్తున్నప్పటికీ, ఆయనకు కాంగ్రెస్ కూటమిలోనే పూర్తి మద్దతు లేదు. మమతా బెనర్జీ వంటి కీలక నాయకులు రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా అంగీకరించడానికి విముఖత చూపిస్తున్నారు. రాహుల్ గాంధీ తనను తాను బలమైన నాయకుడిగా నిరూపించుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఆయన ఆలోచనా విధానం, కుల?మత రాజకీయాలపై దృష్టి సారించడం వంటివి బీజేపీ వ్యూహాలకు ఎదురు నిలవలేకపోతున్నాయి. మోదీ కంటే మెరుగైన పాలన అందిస్తానని నిరూపించడంలో రాహుల్ వెనుకబడి ఉన్నారు. ఇక విపక్షాల్లో ఇతర నాయకుల విషయానికి వస్తే అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ లేదా ఇతర ప్రాంతీయ నాయకులు, జాతీయ స్థాయిలో మోదీకి సవాలు విసిరే స్థాయి ఆకర్షణ లేదా సంస్థాగత మద్దతు కలిగి లేరు. ఈ నేపథ్యంలో, మోదీ రిటైర్మెంట్ తీసుకున్నా, విపక్షాల నుంచి బలమైన ప్రత్యామ్నాయ నాయకత్వం లేకపోవడం దేశ రాజకీయాల్లో నాయకత్వ సంక్షోభాన్ని సూచిస్తోంది.బీజేపీలో 75 ఏళ్ల తర్వాత రిటైర్మెంట్ అనే అప్రకటిత నియమం గతంలో అద్వానీ, ఉమా భారతి, వెంకయ్య నాయుడి వంటి నాయకులపై వర్తింపజేయబడింది. అయితే, ఈ నియమం బీజేపీ రాజ్యాంగంలో లేదు. మోదీ రిటైర్మెంట్‌పై బీజేపీలో ఎటువంటి చర్చ జరగడం లేదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన "75 ఏళ్లు దాటితే సేవలు చాలు" అనే వ్యాఖ్య విపక్షాల్లో చర్చను రేకెత్తించినప్పటికీ, బీజేపీ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. రాజకీయ విశ్లేషకులు మోహిసినా కిద్వాయ్ చెప్పినట్లు, మోదీ స్వయంగా తప్పుకోకపోతే బీజేపీలో నాయకత్వ మార్పు చర్చకు రాదు. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో బలమైన నాయకత్వం అవసరమని ప్రజలు భావిస్తున్నారు. ఈ కారణంగా, మోదీ రిటైర్మెంట్ కోరుకునేవారు చాలా తక్కువ. ఎన్డీఏ మిత్రపక్షాలు, ముఖ్యంగా టీడీపీ, మోదీని సరైన సమయంలో ఉన్న సరైన నాయకుడిగా అభివర్ణిస్తున్నాయి.కౌటిల్యుడు చెప్పినట్లు, ఒక సంస్థ బలంగా ఉండాలంటే, ఒక నాయకుడి అనుపస్థితిలోనూ అది సమర్థవంతంగా నడవాలి. మోదీ ఈ విషయంలో విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. ఆయన తన స్థాయి నాయకత్వాన్ని అందించగల వారసుడిని సిద్ధం చేయలేకపోయారని ఆరోపణలు ఉన్నాయి. బీజేపీలో ఇతర నాయకులు ఎదగకుండా చేయడం లేదా ఆ స్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించకపోవడం వల్ల మోదీ తర్వాత శూన్యత తలెత్తే అవకాశం ఉంది. ఇదే సమస్య విపక్షాల్లోనూ కనిపిస్తోంది, ఎందుకంటే వారు కూడా మోదీకి సమానమైన నాయకుడిని అందించలేకపోతున్నారు. 2029 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, నాయకత్వం ఒక కీలక అంశంగా మారే అవకాశం ఉంది. మోదీ తన రిటైర్మెంట్‌ను ప్రకటించకపోయినా, బీజేపీ తన స్థాయి నాయకత్వాన్ని సిద్ధం చేయడంలో విఫలమైతే, దాని రాజకీయ ఆధిపత్యం ప్రమాదంలో పడవచ్చు. అదే సమయంలో, విపక్షాలు కూడా బలమైన ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని అందించడంలో విఫలమైతే, దేశ రాజకీయాల్లో నాయకత్వ సంక్షోభం తీవ్రమవుతుంది.

# అమెరికాకు ప్రధాని..?



న్యూఢిల్లీ, ఆగస్టు 13, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇండియాపై టారీఫ్‌లతో విరుచుకపడ్డారు. ఏకంగా 50శాతం పన్నులు విధించారు. రష్యాతో చమురు కొనుగోలు చేయడమే దీనికి కారణంగా చెప్పారు. అటు భారత్ సైతం ట్రంప్ తీరుపై ఫైర్ అయ్యింది. ఈ క్రమంలోనే అమెరికాకు ఝలక్ ఇస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అమెరికాతో ఆయుధాల కొనుగోల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేసింది. అంతేకాకుండా రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ యూఎస్ టూర్‌ను రద్దు చేసుకున్నారు. మరోవైపు ప్రధాని మోడీ ఈ నెలాఖరున జపాన్, చైనాలో పర్యటించనున్నారు. అంతేకాకుండా రష్యా ప్రెసిడెంట్ పుతిన్‌ను ఇండియా పర్యటనకు రావాలని ఆహ్వానించారు. ఇవి అమెరికాకు ఒక షాక్‌గా చెప్పొచ్చు. అయితే ప్రధాని మోడీ వచ్చే నెలలో అమెరికాలో పర్యటించే అవకాశం ఉంది. ట్రంప్ టారీఫ్ తర్వాత మోదీ యూఎస్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.వచ్చే నెలలో జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సదస్సు కోసం అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ వెళ్లే అవకాశం ఉంది. ఈ పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో ఇరు దేశాల మధ్య క్షీణిస్తున్న సంబంధాలను మెరుగుపరచడానికి ఈ సమావేశం కీలకం కానుంది. సెప్టెంబర్ 23 నుంచి న్యూయార్క్‌లో జరిగే ఈ సదస్సులో ప్రధాని మోదీ.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సహా పలువురు ప్రపంచ నాయకులతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో అంతర్జాతీయ సమస్యలపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది.ట్రంప్ మోదీని చాలాసార్లు స్నేహితుడు అని అన్నారు. అయితే భారత్‌పై సుంకాల విషయంలో కఠినంగా వ్యవహరించడంతో ఈ స్నేహ సంబంధం దెబ్బతింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ వైట్‌హౌస్‌ను సందర్శించిన తర్వాత, ఈ సమావేశం జరిగితే ఏడు నెలల్లో ఇద్దరు నాయకుల మధ్య ఇది రెండవ సమావేశం అవుతుంది. ముఖ్యంగా వ్యవసాయం, పాడి పరిశ్రమలకు సంబంధించి అమెరికా దిగుమతులను అనుమతించే విషయంలో భారత్ సుముఖంగా లేదు. దీంతో ఆగ్రహించిన ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకం విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తున్నందున అదనంగా మరో 25శాతం సుంకం విధించారు, దీంతో మొత్తం సుంకం 50శాతానికి చేరుకుంది. ఆగస్టు 7న 25శాతం టారీఫ్ అమల్లోకి రాగా.. మిగిలిన సగం ఆగస్టు 27న అమలులోకి రానున్నాయి. ఈ గడువులోగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఇరు దేశాలు తీవ్రంగా చర్చలు జరుపుతున్నాయి.ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం నేపథ్యంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం మానుకోవాలని అమెరికా భారతదేశంపై ఒత్తిడి తెస్తోంది. ఇది రష్యాకు ఆర్థికంగా సహాయపడుతుందని వైట్‌హౌస్ చెబుతోంది. అయితే, అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. అమెరికన్ కంపెనీలు కూడా రష్యా నుంచి యురేనియం, రసాయనాలు, ఎరువులను కొనుగోలు చేస్తున్నాయని భారత్ గుర్తుచేసింది. ఈ సమస్యను చర్చించడానికి ఆగస్టు 15న ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగే సమావేశాన్ని భారత్ నిశితంగా గమనిస్తోంది.

# తెరపైకి వామనరావు హత్య కేసు

కరీంనగర్ , ఆగస్టు 13, దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తెలంగాణ హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు, నాగమణి హత్య కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేయడంతో ఆ రోజు ఏం జరిగింది అనే విషయమై మళ్ళీ చర్చ ఊపందుకుంది. 2021 ఫిబ్రవరి 19న, ఒకవైపు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వేళ..ఉదయం మంథని కోర్టులో ఒక కేసు గురించి వచ్చి హైదరాబాద్ కు తన కారులో తిరిగి వెళ్తున్న క్రమంలో ఇరువురు దంపతులను దుండగులు రామగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని నడిరోడ్డుపై దారికాచి అందరూ చూస్తుండగానే మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హతమార్చారు.

ఈ దాడిలో నాగమణి అక్కడికక్కడే మృతిచెందగా, వామన్ రావు తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో కొట్టుకుంటుండగా గమనించిన కొంతమంది అతన్ని ఒక వాహనంలో పెద్దపల్లి ఆసుపత్రికి తరించగా అక్కడే ఆయన తుది శ్వాస వదిలారు. మంథని పెద్దపల్లి రహదారి మధ్య పట్టపగలు రద్దీగా ఉన్న సమయంలోనే జరిగిన ఈ హత్యాకాండ ను కొంతమంది ప్రయాణికులు మొబైల్ లో చిత్రీకరించారు. అలాగే దాడిలో తీవ్రంగా గాయపడి రోడ్డుపై సహాయం కోసం అర్థిస్తున్న వామనరావు కొనఊపిరితో ఉండగా తనపై దాడి చేసిన వారి వివరాలను వెల్లడించిన ఒక వీడియో కూడా అప్పుడు పెద్ద ఎత్తున వైరల్ అయ్యింది.

ఈ కేసుకు సంబంధించి నిందితులను అరెస్టు చేసి విచారణ జరిపారు. అప్పటి ఐజీ నాగిరెడ్డి కేసు దర్యాప్తు జరిపి ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ సంఘటనపైరెండు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. వివిధ పార్టీల నాయకులు ఆందోళనకు దిగారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే, అప్పటి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మేనల్లుడు బిట్టు శ్రీను తో పాటు కుంట శ్రీను, చిరంజీవి ప్రధాన నిందితులుగా నిర్ధారించగా, వారికి సహకరించిన వారిని కోర్టుకు హాజరుపర్చారు.అనేక మలుపులు తిరిగిన ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ప్రమేయముందని, కేసును సీబీఐకి అప్పగించి సమగ్ర దర్యాప్తు జరుపాలని వామన్ రావు తండ్రి కిషన్ రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసు ఎన్నోసార్లు విచారణకు వచ్చింది కానీ ఫైనల్ గా మంగళవారం మాత్రం ఈ కేసుకు సంబంధించి కీలక ఆదేశాలు సుప్రీంకోర్టు జారీ చేసింది. 2021 ఫిబ్రవరి 19న జరిగిన ఈ హత్యలో అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల ప్రమేయం ఉండడంతో విచారణ సరిగ్గా జరగలేదంటూ గట్టు కిషన్ రావు తరఫున సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులు మేనక గురుస్వామి, చంద్రకాంత్ రెడ్డి తమ వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసులో ఉన్నట్లు ఆరోపించబడుతున్న పుట్ట మధుతో పాటు మరికొంతమంది తరపున వాదిస్తున్న న్యాయవాదులు ఇప్పటివరకు ఈ కేసు విచారణ సరిగ్గానే జరిగిందనీ, కేసు హైకోర్టు పర్యవేక్షణ ఉందని వాదించారు. అలాగే హత్య ఘటన జరుతున్న సమయంలో తీసిన వీడియోలు అన్ని కూడా హైదరాబాదులో ఎఫ్ఎస్ఎల్ సంబంధించి పూర్తి నివేదిక తయారు చేసిందనీ, ఇప్పుడు మళ్లీ కొత్తగా మరొక దర్యాప్తు సంస్థకు ఈ కేసును బదిలీ చేయాల్సిన అవసరం లేదని తమ వాదనలు వినిపించారు. కానీ గట్టు కిషన్ రావు మాత్రం తన కొడుకు, కోడలు హత్యకు సంబంధించిన విచారణ రాష్ట్రంలో సరిగా జరగట్లేదు అంటూ ఆయన తరుపున వినిపించిన వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. సిబిఐకి ఈ కేసును బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు ఈ కేసుకు సంబంధించిన విషయంలో ఎవరైతే నిందితులుగా ఉన్నారో వాళ్లకు ప్రొటెక్షన్ కావాలని కూడా ప్రతివాదులకు చెందిన అడ్వకేట్స్ అడిగినా, ప్రొటెక్షన్ ఇచ్చేది లేదు అనే విషయాన్ని కూడా స్పష్టం చేశారు. సంచలనం సృష్టించిన గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ ఏ విధంగా దర్యాప్తు జరుపుతుంది. పరిస్తితి ఎలా ఉంటుందనే విషయమై చర్చోపచర్చలు ఊపందుకున్నాయి.

# భారీగా తగ్గిన ద్రవ్యోల్బణం

ముంబై, ఆగస్టు 13, (న్యూస్ పల్స్) సామాన్యులకు పెద్ద ఉపశమనం లభించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఆహార ధరలు తగ్గడం వల్ల భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం జూలైలో 1.55 శాతానికి తగ్గింది. ఇది ఎనిమిది సంవత్సరాలలో కనిష్ట స్థాయి. గత ఆరు సంవత్సరాలలో ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టాలరెన్స్ బ్యాండ్ అయిన 2 శాతం నుండి 6 శాతం కంటే తక్కువగా ఉండటం ఇదే మొదటిసారి. జూన్ 2017 తర్వాత ఇది సంవత్సరానికి అత్యల్ప ద్రవ్యోల్బణ రేటు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం కూడా ఏప్రిల్‌లో 3.16 శాతం, జూలై 2024లో 3.54 శాతం నుండి తగ్గింది. 50 మంది ఆర్థికవేత్తలతో కూడిన రాయిటర్స్ సర్వే జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం 1.76 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది.రిటైల్ ద్రవ్యోల్బణంలో దాదాపు సగానికి సమానమైన ఆహార ద్రవ్యోల్బణం -1.76 శాతంగా ఉంది. గత నెలలో ఇది 1.06 శాతం తగ్గుదలతో పోలిస్తే, ఇది గణనీయంగా తగ్గింది. వర్షాకాలం అసమానంగా ఉన్నప్పటికీ, వసంతకాలంలో మంచి పంటలు భారతదేశానికి ఆహార ధరలను అదుపులో ఉంచడానికి సహాయపడ్డాయి. ఇది ఒక దశాబ్దానికి పైగా దేశంలో అతి ఎక్కువ కాలం ద్రవ్యోల్బణం తగ్గడానికి దారితీసింది.ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ (ఓఖఅ) రేట్లను 5.50 శాతం వద్దనే ఉంచి, ద్రవ్యోల్బణ అంచనాను మరింత అనుకూలంగా పేర్కొన్న దాదాపు వారం తర్వాత ఈ గణాంకాలు వెలువడ్డాయి. ఫిబ్రవరి నుండి వరుసగా మూడు రేటు కోతల తర్వాత ఈ విరామం వచ్చింది. ఈ కాలంలో, ఆర్‌బిఐ రెపో రేట్లను 1 శాతం తగ్గించింది. కమిటీ ఇప్పటివరకు తన వైఖరిని తటస్థంగా ఉంచుకుంది. ఇంధనం, విద్యుత్ ధరలు జూన్‌లో 2.55 శాతం నుండి జూలైలో 2.67 శాతానికి పెరిగాయి. ఇటీవల, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై 50 శాతం సుంకం విధించారు. ఇందులో 25 శాతం సుంకం అమలు చేశారు. ఆగస్టు చివరి వారంలో 25 శాతం సుంకం విధించారు. అటువంటి పరిస్థితిలో, వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయకూడదనే ఆర్‌బిఐ నిర్ణయం ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది.ఆహార పదార్థాలు, ముఖ్యంగా కూరగాయల ధరలు అస్థిరంగా ఉండటంతో, 2026 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని కేంద్ర బ్యాంకు ఎంపీసీ గత వారం తెలిపింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు తగ్గాయని, అయితే రాబోయే సుంకాల వల్ల ప్రభావితమైన ప్రపంచ వాణిజ్యం ఒత్తిడిలో ఉందని ఆర్‌బిఐ తెలిపింది.2026 పూర్తి ఆర్థిక సంవత్సరానికి, ఆర్‌బిఐ కోర్ ద్రవ్యోల్బణం 3.1 శాతంగా ఉంటుందని అంచనా వేసింది, ఇది జూన్‌లో చేసిన 3.70 శాతం అంచనా కంటే తక్కువ. అయితే, వినియోగదారుల ధరల సూచిక 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 4.9 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇది ఆర్‌బిఐ లక్ష్యం 4 శాతాన్ని మించిపోతుంది. త్రైమాసిక వారీ అంచనాల గురించి మాట్లాడితే, ద్రవ్యోల్బణం రెండవ త్రైమాసికంలో 2.1 శాతం, మూడవ త్రైమాసికంలో 3.1 శాతం, నాల్గవ త్రైమాసికంలో 4.4 శాతంగా ఉంటుందని అంచనా వేయడం జరిగింది. ఎంపిసి కూడా కోర్ ద్రవ్యోల్బణం 4 శాతం వద్ద స్థిరంగా ఉందని భారత రిజర్వ్ బ్యాంక్ తెలిపింది

# తెలంగాణ కాంగ్రెస్ లో ముసలం

హైదారాబాద్, ఆగస్టు? 13,టీ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల టైంలో అంతా కలిసి పనిచేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. దీంతో ఇక ఇప్పుడు పదవుల లొల్లి మొదలైంది. ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ లొల్లికి మరింత ఆజ్యం పోసింది. మంత్రి పదవి ఆశించి భంగపడ్డ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి తలనొప్పిగా మారారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతోపాటు, రాష్ట్ర నాయకత్వం తనను అవమానిస్తోందని ఆయన ఆరోపిస్తూ, పలు సందర్భాల్లో పరోక్షంగా, ప్రత్యక్షంగా తన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదం తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలను మరింత తీవ్రతరం చేస్తోంది.రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సమయంలో పార్టీ అధిష్ఠానం తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పదేపదే ప్రస్తావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడంతోపాటు, మునుగోడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కీలక పాత్ర పోషించినా, హామీ నెరవేరలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యలను స్వాగతిస్తూ, రాష్ట్ర నాయకత్వం తనకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఈ ఆరోపణలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డి వంటి నాయకులపై పరోక్షంగా చేస్తున్నారు. మరోవైపు ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వడంలో తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు.రాజగోపాల్ రెడ్డి తాజాగా తన వాదనలో ఖమ్మం, నల్గొండ జిల్లాల మధ్య పోలికను తెరపైకి తెచ్చారు. ఖమ్మం జిల్లాలో 9 మంది ఎమ్మెల్యేలకు ముగ్గురు మంత్రులు ఉండగా, 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు కూడా ముగ్గురు మంత్రులు ఉండటంలో తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యాఖ్యలను కేవలం వ్యక్తిగత అసంతృప్తిగా పరిమితం చేయకుండా, మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి అన్యాయం జరుగుతోందనే కోణంలో మలిచారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్ల మునుగోడు అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు ఆగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. "మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే, అది నాకు అన్యాయం జరిగినట్టే" అని ఆయన పేర్కొనడం ద్వారా, తన రాజకీయ లక్ష్యం పదవి కంటే ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డిపై ఆయన చేసిన విమర్శలు, సోషల్ మీడియా వేదికలపై ఆయన పరోక్ష దాడులు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. జానారెడ్డిని "ధృతరాష్ట్రుడు"గా పోల్చడం, రేవంత్ రెడ్డి దీర్ఘకాల సీఎం పదవి వ్యాఖ్యలపై కౌంటర్ ఇవ్వడం వంటివి ఆయన ధోరణిని స్పష్టం చేస్తున్నాయి. అయితే, ఈ విమర్శలు పార్టీ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచడంతోపాటు, రాజగోపాల్ రెడ్డి రాజకీయ భవిష్యత్తును కూడా ప్రశ్నార్థకంగా మార్చాయి. పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

హామీ ఇచ్చినప్పుడు తెలియదా

మంత్రి పదవి ఇస్తామన్న హామీపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సం చలన వ్యాఖ్యలు చేశారు. 'నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని, పార్లమెంట్‌ఎన్నికల సమయంలో రెండోసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని.. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మ ల్లయ్య అన్న చందంగా ఉంది. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జి ల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్లగొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా, ఇద్దరం అన్న దమ్ములం సమర్థులమే, ఇద్దరం గట్టివాళ్లమే, ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి. ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న" అని వ్యాఖ్యానించారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ సత్యంతో కలిసి ప్రారంభించా రు.మంత్రి పదవి ఇస్తామన్న హామీ ఆలస్యమైంది, సమీకరణాలు కుదరటం లేదని అంటున్నారు, ఎందుకు కుదరటం లేదని ప్రశ్నించారు. పదవి రాకుండా ఎవరడ్డుకుంటున్నారని నిలదీశారు. మంత్రి పదవిపై మాటిచ్చారు, పదవి ఇచ్చిన ప్పుడు ఇవ్వండిగానీ వెనకబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మాత్రం ఆపొద్దని కోరారు. తనకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడుకు అన్యాయం జరగవద్దన్నారు. మునుగోడు వెనుకబడి ఉందని చెప్పారు. ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమేకానీ తన కోసం కాదన్నారు.

## సాగర్ కు భారీ వరద పోటు

నల్గొండ నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు భారీ వరద ప్రవాహం పోటెత్తింది. దాంతో అధికారులు 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసారు. ఇన్ ఫ్లో, 1,74,533 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో : 2,33,051 క్యూసెక్కులు . పూర్తి స్థాయి నీటి మట్టం : 590 అడుగులు. ప్రస్తుత నీటి మట్టం : 589.30. పూర్తి స్థాయి సామర్థ్యం : 312.0450 టీఎంసీలు. ప్రస్తుత సామర్థ్యం : 309.95 టీఎంసీలు

# భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

హైదరాబాద్ , ఆగస్టు 13, భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది.

దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు?భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? ఇందులో కొత్తదనం ఏముంది? తెలుసుకుందాం.హైదరాబాద్ మహానగర వాసులను నిత్యం వేధిస్తున్న వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పబ్లిక్ అండ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినా ఎట్టకేలకు పూర్తి అయింది.

మహానగర వాసులను వేధిస్తున్న పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం.. మరో ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన థియేటర్ కూడా నిర్మించారు. పబ్లిక్, ప్రైవేట్ విధానంలో దాదాపు రూ. 100కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుని నిర్మాణం జరిగింది.

అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు మెట్రో ఎండీ ఔూ రెడ్డి వివరించారు. ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను కమర్షియల్ పర్పస్ కేటాయించారు.

ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్ని రకాల సదుపాయాలు కలిగిన రెండు సినీ థియేటర్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 200 పైగా కార్లు, 200 వరకు టూ వీలర్ పార్కింగ్ చేయవచ్చని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని అధికారులు అంటున్నారు.

# 80 మార్కులకే టెన్త్ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 13, రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కీలక మార్పులు చేస్తున్నట్లు విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై తాజాగా యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటాయని తెలంగాణ విద్యాశాఖ తాజాగా వెల్లడించింది. అయితే పదో తరగతి పరీక్షల్లో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని, 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులకు కేటాయించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.నిజానికి, పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నవంబర్‌లో ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం వంద మార్కులకు పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. అయితే ఈ నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. దీంతో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాదికి అసలు ఇంటర్నల్ మార్కులు ఉంటాయా? లేదా? అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ మేరకు ప్రకటన జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు క్లారిటీ లభించింది. ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ ఈ మేరకు పాత విధానాన్నే కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది.

# అలా అడ్డంగా బుక్ చేసేశాడు,...

హైదరాబాద్, ఆగస్టు 13, మేడం మీ బాంచన్.. నేను అంత ఇచ్చుకోలేను. అసలు ఆ భూమి మాకు వంశపారంపర్యంగా వస్తోంది. ఈ భూమికి సంబంధించి ప్రొసీడింగ్ కాపీ ఇవ్వడానికి ఇన్ని రోజులు మమ్మల్ని తిప్పిస్తున్నారు. ఇది మీకేమైనా న్యాయమా.. పైగా డబ్బుల కోసం మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు.. ప్రభుత్వ పరంగా జీతం తీసుకుంటున్నారు కదా.. జర మా పని చేయండి" అంటూ పదేపదే వారు బతిమిలాడారు. ఆయనప్పటికీ ఆ మేడంగారు వినిపించుకోలేదు. పైగా డబ్బులు ఇస్తేనే పనిచేస్తానని చెప్పింది. దీంతో వారికి ఒళ్ళు మండింది. 15వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. రెవిన్యూ సెక్షన్లో ఆమె కీలక అధికారిగా పనిచేస్తున్నది. నవీపేట మండలం తహసీల్దార్ కార్యాలయానికి ప్రొసీడింగ్ కాపీ పంపించాలని ఓ వ్యక్తి కొద్దిరోజులుగా సుజాత చుట్టు తిరుగుతున్నారు. అయితే ఆమె లంచం ఇస్తేనే ఆ కాపీ పంపిస్తానని చెప్పడంతో.. అతడు ఆమెను బతిమిలాడాడు. ఆయినప్పటికీ సుజాత ఒప్పుకోలేదు. పైగా తనని కలవడానికి అతడు వచ్చిన ప్రతిసారి తిరస్కారంగా సమాధానం చెప్పింది. దీంతో అతడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు చెప్పాడు. వారు సూచించిన విధంగా కెమికల్ కోటెడ్ కరెన్సీని మంగళవారం వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో ఇచ్చాడు. అతని వద్ద డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా సుజాతను పట్టుకున్నారు.సుజాత రెవెన్యూ విభాగంలో కీలక హోదాలో పనిచేస్తున్నప్పటికీ.. ఆమె మీద విపరీతమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఓ ప్రాంతంలో పనిచేస్తూ.. అక్కడి రైతుల భూములకు సంబంధించిన దస్త్రాలు ఇవ్వడానికి ఆమె లంచం డిమాండ్ చేశారు. అప్పట్లో ఆ రైతులు రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు ఆమెపై చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ సుజాత పనితీరు మారలేదు. వికారాబాద్ లో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆమె.. ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ చేశారు. చివరికి ఏసీబీ అధికారులకు ఇలా దొరికిపోయారు. వికారాబాద్ కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు చేసిన దాడుల్లో రెవెన్యూ అధికారి దొరకడం సంచలనం కలిగిస్తోంది. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్నారు. లంచాలు తీసుకుంటూ దొరికిపోతున్న అధికారుల్లో రెవెన్యూ శాఖకు చెందిన వారే అధికంగా ఉన్నారు. గతంలో పురుష అధికారులు మాత్రమే ఏసీబీ దాడుల్లో దొరికేవారు. కానీ ఇప్పుడు మగ అధికారులతో మహిళ అధికారులు పోటీపడుతున్నారు. లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోతున్నారు.

## ఉధృతంగా కాగ్నా నది జాగ్రత్తలను పాటించాలని ఎస్పీ సూచన

వికారాబాద్ జిల్లా ప్రజలు వర్షంలో ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సూచించారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో నాలుగైదు మండలాల్లో వాగులు ఉధృతంగా ప్రవహిస్తోన్నాయి కాబట్టి ప్రజలు అందరూ తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. యాలాల్ , కరన్ కోట్, బోంరాస్ పేట్, తాండూరు మండలాల్లో కాగ్నానది ఉధృతంగా సాగుతోందనీ అవసరమైతే తప్ప ప్రజలు టూవిల్లర్ పై ప్రయాణం చేయవద్దన్నారు. కల్వర్టుల పైన ఒక ఫీట్ నీళ్లు ప్రవహిస్తునందన రోడ్డుపై నుండి దాటవద్దని సూచించారు. స్కిడ్ అయి పడిపోతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని తెలిపారు.

కల్వర్టుల వద్ద ఇప్పటికే భారీ కేడ్లు ఏర్పాటు చేసి వాహన దారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నరు. అపద సమయంలో 100కు డైల్ చేస్తే పోలీసులు తగిన సహాయ చర్యలు చేస్తారని ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## గురువారం నాడు కూకట్ పల్లి లో తిరంగా ర్యాలీ

హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గం లో స్వచ్ భారత్ అభియాన్ అధ్యక్షుడు కాంతారావు ఆధ్వర్యంలో రేపు జరగబోయే "ఏ మార్చ్ ఫర్ ది నేషన్" పేరిట తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం తన నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సైతం హాజరవుతారని ఆయన ప్రకటించారు. దేశం కోసం, మన కోసం నడుం బిగించి ప్రతి ఒక్కరు ఈ ర్యాలీలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందడంతో పాటు అన్ని దేశాలకు దీటుగా ఆర్థిక , రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ తిరంగా ర్యాలీ రేపు ఉదయం 8 గంటలకు నిజాంపేట్ క్రాస్ రోడ్డు నుండి కూకట్ పల్లి కూడా ట్రక్ పార్క్ వరకు సాగుతుందని అన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఆత్మహత్య

రంగారెడ్డి రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రి బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి రిత్విక్ రాజ్ ఆత్మహత్య చేసుకున్నారు.

స్పృహ తప్పి పడివున్న రిత్విక్ ను తోటి విద్యార్దులు హుటాహుటిన లంగర్ హౌజ్ లోని మైత్రి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడు యూనివర్సిటీ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విద్యార్థి మృతదేహాన్ని పోలీసులు ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

నిజామాబాద్, ఆగస్టు 13, ల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పా లన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెం డు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారిం ది. పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. వీధుల్లో చిన్న గుంత ఏర్పడినా పూడ్చేవారే కరువయ్యారు.ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నది. ఈగలు, దోమల బెడద పెరిగి వ్యాధులు వి జృంభిస్తున్నాయి. పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బంది కరంగా మారింది.గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి మండలంలో ప్రత్యేకాధి కారుల పాలనలో పారిశు ధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది.పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. గ్రామాల్లో, పలుచోట్ల వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో, పల్లె, పట్టణ ప్రగతి పేరిట ప్రతినెలా జిల్లాకు రూ.12 కోట్ల నుంచి రూ.16 కోట్లు ఇచ్చి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది.గ్రామాలకు కేంద్రం నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆపలేదు. దాంతో రాష్ట్రంలోని పల్లెలు కొత్త రూపు సంతరించుకు న్నాయి. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు దారుణంగా మారాయి.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలలు దాటినా ఇటు రాష్ట్రం నుంచి అటు కేంద్రం నుంచి పంచాయతీల కు నిధులు రావడం లేదు. ఇటీవల కాంగ్రెస్ సర్కారు ఎంతో ఆర్భాటంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం నిర్వహించినప్పటికీ నయాపైసా ఇవ్వకపోవడంతో తూతూ మంత్రంగా జరిగిపోయింది. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా మురికి గుంతలు, చెత్తా చెదారంతో నిండిన వీధులు, పెరుగుతున్న పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా గ్రామ పంచాయతీలకు నెలనెల రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ కాకపోవడంతో జీపీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించే వారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది సర్పంచుల పదవీ కాలం పూర్తయిన తర్వాత పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై పడింది. జిల్లాలోని ఆయా పంచాయతీల్లో సెక్రటరీలు చేసిన అప్పులు ఒక్కొక్కరివి రూ.50 వేల నుంచి రూ. లక్షల వరకు ఉన్నట్లు సమాచారం.ప్రభుత్వం ఇటీవల ఉద్యోగుల బదిలీలకు జీఓ తీసుకురావడంతో ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పంచాయతీ సెక్రటరీలు కూడా తమ అర్హతను బట్టి ఎక్కడి వెళ్లాలో వెతుక్కునే పనిలో, పడి బదిలీ అయ్యారు. మరోపక్క బదిలీ అయినా సెక్రటరీలు తాము ఖర్చులు చేసిన బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు సెక్రటరీలు మదనపడుతున్నారురోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని,ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందనిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బాగోగులు ప్రజా ప్రభుత్వ పాలనలో బాగుపడాలి. అంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక అధికారుల పాలన నుండి స్థానిక సర్పంచ్ల పాలనలోకి చేరితే అధికారులకు ప్రజలకు సమన్వయంగా ఉంటుందని స్థానిక గ్రామ ప్రజలు పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వం నుండి సమయానికి నిధులు రాకపోవడంతో కొన్ని సందర్భాలలో తమ చేతి నుండి డబ్బులు ఖర్చు చేసి గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు చెత్త ట్రాక్టర్లు గాని త్రాగునీటి సమస్యకు గ్రామాలు గ్రామాలలో మోటార్ల రిపేర్ లు, పైప్ లైన్ మరమ్మత్తులు, వీధి దీపాలకు, పలు సమస్యలకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారే చేతి నుంచి డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన తర్వాత తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రెండేళ్లైనా ఇంకా ఎప్పుడు నామినేటెడ్ పదవుల కోసం ఆరాటం

కరీంనగర్, ఆగస్టు 13, నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలు ము మ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయి న నేపథ్యంలో నామినేటెడ్ పదవులను పూ ర్తిస్థాయిలో భర్తీ చేస్తారనే ఆశాభావం నాయకుల్లో ఉంది. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల సమ యాల్లో టిక్కెట్లకు పోటీపడి నాడు అధిష్టానం హామీ మేరకు ఉపసంహరించుకున్న నేతల్లో కొందరికి పదవులు దక్కాయి.చాలామంది నేతల్లో వారికిచ్చిన హామీని నెరవే ర్చుతారనే నమ్మకంతో ఉన్నారు. రాష్ట్ర స్థా యి కార్పొరేషన్ చైర్మన్ల కోసం కీలకమైన కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులతోపాటు, కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల కో సం ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో ఎవరికి పదవీయోగం కలుగు తుందనేది ఆసక్తిగా మారింది.సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భర్తీ ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన మం త్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చుట్టూ ఆ శావహులు ప్రదక్షిణలు చేస్తున్నారు. రా ష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లో క్సభ ఎన్నికలకు ముందు తొలిదశలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు పాలకమండళ్లను ని యమించింది.ఉమ్మడి జిల్లా నుంచి మ హిళా కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద, ప్ర భుత్వ సలహాదారుగా అర్కాల వేణుగోపాల్, వక్ఫ్బర్డు చైర్మన్ గా అహ్మద్ పాషా, సుడా చైర్మన్ గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి గ్రంథాల య సంస్థ చైర్మన్లను నియమించారు. మొ త్తం ఏడుగురికి పదవులు దక్కాయి.జిల్లాలోని అందరు నాయకులతో సమన్వయం చేసుకునే సామర్థ్యం కలిగి ఉండడం, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లాలో గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా పార్టీని నమ్ముకుని ఉం డడంతోపాటు అదేవిధంగా అభ్యర్థుల విజ యం కోసం శ్రమించిన నాయకులు, బీసీ వర్గాల నుండి ప్రాధాన్యత లభిస్తుందని ఆశిస్తున్నారు. ఇటీవల జిల్లా ఇంచార్జి అద్దంకి దయాకర్ నియోజకవర్గాల వారీగా సమావేశమై నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి పేర్లను సేకరించిరు.నియోజకవర్గానికి ఇద్దరి పేర్ల చొప్పున సీల్ కవర్ను పీసీసీ అధ్యక్షుడితోపాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనా క్షి నటరాజ్, సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు. రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులు ఆశిస్తు న్నవారిలో మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మో హన్, బీసీ నాయకుడు వైద్యుల అంజన్ కు మార్, హుజూరాబాద్ నుండి పత్తి కృష్ణారెడ్డి, వేములవాడ నుంచి మనోహర్ రెడ్డి, సి రిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి డైరెక్టర్ స్థానా లు ఆశిస్తున్నవారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ, మాజీ కార్పొరేటర్ అర్ష కిరణ్మయితోపాటు ప్రస్తుత డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్టీ నాయకులు ఈశ్వర్ గౌడ్, పులి ఆంజనేయు లు గౌడ్, సుజిత్ కుమార్, అరుణ్ తోపాటు పలువురు ఉన్నారు.

సీల్ కవర్లో ఎవరి పేర్లు ఉన్నాయో, మంత్రులు ఎవరి పేర్లు సూచిస్తున్నారో నామినేటెడ్ పదవుల భర్తీ అనంతరం తేలనుంది.వివాదాలకు తావులేకుండా పో స్టులు భర్తీ చేయాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లుతెలిసింది.

## తహసీల్దార్ కార్యాయం ముందు యువకుడి ఆత్మహత్యాయత్నం

వికారాబాద్ కుల్కచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసాడు. ఘనాపూర్ కు చెందిన నందకుమార్ తన తండ్రి పేరిట ఉన్న భూమి విరాసత్ చేయడం లేదంటూ తల్లితో కలిసి ఆత్మహత్యాయత్నం చేసాడు. పెట్రోల్ పోసుకోగానే స్థానికులు వెంటనే అడ్డుకున్నారు. పోలీసులు తల్లి కొడుకులను స్టేషన్ కు తరలించారు. తండ్రి కుర్వ రామయ్య పేరిట ఘణాపూర్ గ్రామంలో 626/1 లో 5 ఎకరాల పొలం వుంది. 2019 లో తండ్రి మరణించాడు. అయితే భూమి కాస్తులో మరొకరు వుండడంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. 2024 లో జూన్ లో తల్లి పేర విరాసత్ చేయమని కోర్టు ఆర్డర్ ఇచ్చింది. అప్పటి నుండి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ బాధితులు తిరుగుతున్నారు. ఇంతవరకు పని కాకపోవడంతో చేసేదేమీ లేక పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసారు.

## డీపీఎస్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా

నాచారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, డిపిఎస్ చైర్మన్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ చందర్ రావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా హర్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు గడచిన ఐదేళ్లుగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, హర్ ఘర్ తిరంగాలో భాగంగా 40 లక్షల ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేస్తామన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. విభజన సందర్భంగా చోటు చేసుకున్న విషాద ఘట్టాలను తెలియజేసేందుకు 14న విభజన దినంగా పరిగణిస్తామని, ఈ సందర్భంగా మౌన ర్యాలీలు నిర్వహిస్తామని రాంచంద్రరావు వివరించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి..

# పంటలు సాగు చేసే రైతులకు న్యాయ సేవలు అందించడమే లక్ష్యం భూమి సునీల్



**ప్రజాబలం కొల్చారం మండలం ఆగస్టు 13** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రాలలోని రైతు వేదికలలో ఆయా మండలాల తహసిల్దార్ లు శ్రీనివాసాచారి, శ్రీనివాస్, ల అధ్యక్షతన సాగు న్యాయ యాత్ర రైతు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంటలు సాగు చేసే రైతులు విత్తనం వేసిన నాటి నుండి పంట చేతికొచ్చే మార్కెట్ కు తరలించే వరకు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేసిన చట్టాలను రైతులకు తెలియజేయడం ద్వారా చట్టం రైతులకు చుట్టంగా మారి లీవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్ర కార్యక్రమం చేపట్టినట్లు భూమి సునీల్ అన్నారు.తినడానికి తిండి కోసం పంటలు పండించే దశ నుంచి మార్కెట్లో విక్రయించడం కోసం వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారం కోసం, సాగు విధానంలో వస్తున్న మార్పులకు తగ్గట్టుగా సాగు సాఫీగా సాగడం కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు అమలు లోకి తీసుకు వచ్చింది అన్నారు. రైతులు చట్టాలను తెలుసుకొని వాటిని వినియోగించుకోగలిగితేనే రైతులు ముందుకు సాగే పరిస్థితులు వచ్చాయన్నారు. భూమి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నాణ్యతలేని విత్తనాలు ఎరువులు పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లినప్పుడు మార్కెట్ మోసాలు జరిగినప్పుడు పంటల బీమా అందనప్పుడు ఇలా పలు సందర్భాల్లో రైతులకు చట్టాలతో అవసరం ఏర్పడుతుందన్నారు.

అందుకోసమే ప్రతి రైతుకు చట్టాలు తెలియజేయాలన్న సంకల్పంతో లీఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్ర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భూములకు సంబంధించిన చట్టాలపై, భూభారతి చట్టం 2025 పై అవగాహన కల్పించారు. భూమి నుండి పట్టాదారు పాసుపుస్తకం లేకపోతే తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం 20 25 సెక్షన్ 4 (6) రూల్ 4 ప్రకారం భూభారతి పోర్టల్ లో మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొని కొత్త పట్టాదారు పాసు పుస్తకం పొందవచ్చని తెలిపారు. గతంలో ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. మీ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదైన సర్వేనెంబర్ మిస్సయిన పట్టాదారు పేరు ఇతర వివరాలు తప్పుగా రాసిన భూమి స్వభావం మారిన భూమి సంక్రమించిన విధానం తప్పుగా నమోదైన భూభారతి చట్టం సెక్షన్ 4(5) రూల్ నాలుగు ప్రకారం భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని మార్పులు నమోదు చేసుకోవచ్చని అన్నారు విత్తనం వల్ల నష్టం కలిగితే పరిహారం పొందవచ్చు పంటల సాగులో కీలకమైన విత్తనం వల్ల రైతు నష్టపోతే పరిహారం పొందేలా నూతన చట్టాలను ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు. ఇందుకోసం రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని విత్తనాలు తీసుకువచ్చిన డబ్బా, సంచిని దాచి ఉంచుకోవాలన్నారు. విత్తనాల గురించి సమాచారం తెలుపుతూ ఇచ్చిన కాగితాలను దాచి ఉంచాలని వీలైతే కొన్ని విత్తనాలకు కూడా భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు., పంట నష్టం జరిగితే వెంటనే సంబంధిత కంపెనీ డీలర్ కు ప్రతినిధికి తెలియజేయాలని రైతులకు సూచించారు

పంటల సాగులో సాగునీరే కీలకం సాగునీటి కోసం అనేక చట్టాలు రైతులు పంట సాగులో ప్రతి చొక్కా నీటు నీరు విలువైందని అందుకే ప్రభుత్వం వాల్టా చట్టం తీసుకువచ్చింది అని భూమి సునీల్ అన్నారు. తెలంగాణ వాల్టా చట్టం 2002 ప్రకారం బోరు వేయాలన్నా భావితవ్వాలన్న చెట్టు కొట్టాలన్న ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అన్నారు. తెలంగాణ సాగునీటి చట్టాలు తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి కార్పొరేషన్ చట్టం 1997 సాగునీటి నిర్వహణ చట్టం 1997 సాగర్ సాగునీటి వనరుల నియంత్రణ చట్టం 2009 చట్టాల ద్వారా సాగునీటి నిర్వహణ రాష్ట్రంలో జరుగుతుందన్నారు చెరువులను కాపాడుకోవాలని చెరువులను ఎవరైనా ఆక్రమిస్తే భూ ఆక్రమణ చట్టం 1905 కింద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ అవగాహన సదులు క్షేత్రస్థాయి పర్యటన రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులకు రైతులు పంట రుణాలు ఇవ్వాలి

పంట సాగులో రైతులు బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చు అని ఆర్బిఐ ఆదేశాలను అనుసరించి బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు తెలంగాణ మనీ లీడర్స్ చట్టం 13 49 పసలేని అనుసరించి రుణాలు ఇవ్వాలని రైతులను వేధిస్తే చట్టంపైన పైన చర్యలు ఉంటాయని భూమి సునీల్ రైతులకు అవగాహన కల్పించారు చిన్న రైతుల రుణాల నుండి విముక్తి పొందడం కోసం తెలంగాణ రుణ విముక్తి చట్టం 2016 ప్రకారం రాష్ట్ర రుణ విముక్తి కమిషన్ను ఆశ్రయించవచ్చని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు

పంటల బీమా రైతులకు ధీమా

రైతులు సాగు చేసే పంటలకు బీమా చేసినప్పుడే రైతులకు ధీమా ఉంటుందని రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా కోసం పథకాలు తీసుకోవచ్చి అమలు చేస్తున్నాయని రైతులకు కూడా ప్రీమియం చెల్లించి పంటల బీమా పొందవచ్చు అన్నారు. అకాల వర్షాలు కరువు పరిస్థితులు, తదితర కారణాల వల్ల పంట నష్టపోతే రైతులు బీమా పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగాభూమి రిజిస్ట్రేషన్ పట్టాదారు హక్కులు, చట్టపరమైన రక్షణ, భూ వివాదాల పరిష్కార మార్గాలపై విత్తన నష్టాల వల్ల తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ చైర్మన్ ఓ ఎస్ డి వెంకట హరిప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, లీవ్ సంస్థ న్యాయవాదులు, ప్రతినిధులు అభిలాష్ జీవన్ మల్లేష్ ప్రవీణ్ సందీప్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వ్యవసాయ అధికారులు శ్వేతా కుమారి ఏఈవోలు రైతులు పాల్గొన్నారు

# సింగూరు ప్రాజెక్టు నుండి దిగువకు జలాలు విడుదల

## ఈ సాయంత్రం ఒక గేటు ద్వారా నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 13 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయిన పుల్కల్ మండల పరిధిలో గల ,సింగూరు ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతంలో భారీ వర్ష సూచన వలన మరియు ప్రాజెక్టులోకి 5, వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు అనగా13, 8,2025, నాడు ఏ సమయంలోనైనా, నదిలోకి నీటిని విడుదల చేయడం జరుగుతుందని, దిగువ ప్రాంతాల వారు తగిన జాగ్రత్తలు తీసుకోగలరని అలాగే నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు గొర్ల కాపరులు, మరియు చేపల వేటకు పోయేవారు నదిలోకి వెళ్ళరాదని అధికారులు ఈరోజు ఉదయం విజ్ఞప్తి చేశారు, ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో ఎక్కువగ రావడంతో పై అధికారుల ఆదేశానుసారం ఈరోజు తేదీ13,8, 2025, రోజున ప్రాజెక్టు నుండి దిగువ నదిలోకి ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి 8,800, క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్టు ప్రాజెక్టు అధికారులు ఏఈ మైపాల్ రెడ్డి,తెలియజేశారు...

# కాలువల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగించండి

## కమిషనర్ ఎన్.మౌర్య

నగరంలోని అన్ని కాలువల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ (చెత్త, పేరుకుపోయిన మట్టి) తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఎల్.ఐ.సి. రోడ్డు, ఆఫీసర్ క్లబ్, రామకృష్ణా పురం, హమీద్ నగర్, మంచినీళ్ల కుంట తదితర ప్రాంతాల్లో ప్రజా పిర్యాదులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రెయినేజీ కాలువలు లీక్ అవుతున్నాయని, వర్షపు నీరు ఆగుతున్నాయనే పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో గల కాలువల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగిస్తే మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఉదయం ముందుగా చెత్తకుప్పలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపైన, కాలువల్లో చెత్త వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మధు, డి.ఈ. లు మధు, శిల్ప, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ఈడీ ముందుకు మంచు లక్ష్మీ



హైదరాబాద్ నటి మంచు లక్ష్మి బుధవారం బషీర్ బాగ్ లోని ఈడీ కార్యాలయానికి విచారణ నిమిత్తం చేరుకున్నారు. ఆమె పై బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కు భారీగా డబ్బులు తీసుకున్న ఆరోపణలు ఉన్నాయి. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో నటి మంచు లక్ష్మి నేడు ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరయ్యారు.

# ఆగష్టు 19 - 21 తేదీల్లో అమరావతిలోని ఎస్వీ ఆలయంలో పవిత్రోత్సవాలు

తిరుపతి, అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19 - 21వ తేదీ వరకు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని మహా నగరం అమరావతి ( వేంకటపాలెం)లో టిటిడిచే నిర్మింపబడి, కొలువుతీరి వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుందు ప్రప్రథమంగా లోక కల్యాణార్థం, సర్వలోకహితార్థం శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రరీత్యా పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు.ఆగష్టు 18వ తేదీ సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణం జరుగనుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృతస్సంగ్రహణం నిర్వహిస్తారు.ఆగష్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు.ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.ఆగష్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు.

# యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడ్మిషన్ల ప్రక్రియ మొదలు పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు - 13 (ప్రజాబలం ప్రతినిధి)**యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ సెంటర్లో అడ్మిషన్ల ప్రక్రియ పోస్టర్లు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

2025-26/27 విద్యా సంవత్సరానికి ఐ.టి.ఐ లలో అడ్మిషన్ కొరకు గడువు ఈ నెల 6 వ తేదీ నుంచి 28వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికేట్ లను టపదో తరగతి, కుల ధృవీకరణ, స్థానిక (లోకల్) స్టడీ (కనీసం 6 తరగతులు తెలంగాణలో చదివి ఉంటే వారిని స్థానిక అభ్యర్థులుగా పరిగణిస్తారని వివరించారు. తీసేని ఆన్లైన్లో మీ పాసుపోర్ట్ సైజ్ ఫోటోతో సహా స్కాన్ చేసి అప్ లోడ్ చేసుకోవాలని సూచించారు. https://iti.telangana.gov.in అనే వెబ్ సైట్ నందు , మీ మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు

ఏటీసీలో

1. సి ఎన్ సి మెషినింగ్ టెక్నీషియన్.
2. ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్,
3. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ , డిజిటల్ తయారీ సాంకేతిక నిపుణుడు,

4.తయారీ ప్రక్రియ నియంత్రణ మరియు ఆటోమేషన్ టెక్నీషియన్, 5. మెకానిక్ ఎలక్ట్రిక్ వాహనం. 6. వర్చువల్ విశ్లేషణ , డిజైనర్-ఫెమ్ (పరిమిత మూలక పద్ధతి) తెలిపిన ట్రేడ్ లలో అవకాశం ఉన్నదని వెల్లడించారు. 1-8-2025 నాటికి అభ్యర్థికి కనీసం 14 సంవత్సరాలు నిండి ఉండాలని, అభ్యర్థుల మార్కులు, రిజర్వేషన్, స్థానికత, మీ ఆప్షన్ ల ఆధారంగా సీట్ (అడ్మిషన్) కేటాయిస్తారని స్పష్టం చేశారు ఐటీఐలో కూడా అప్లికేషన్ స్వీకరించరని, ఆన్లైన్ లో మాత్రమే అప్లై చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత తదితరులు పాల్గొన్నారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ రమణ క్లీనిక్‌లో డా॥ఆర్.వి .రమణ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్.ధన్‌రాజ్ సురేష్ ముదిరాజ్ ,వెంకటేష్ లలిత్‌జైన్ ,యోగేష్ తదితరులు

# మత్తు పదార్థల వినియోగాన్ని అరికట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 13:సమాజంలో మాదకద్రవ్య వ్యసనం పెద్ద సమస్యగా పరిగణించవచ్చు.మత్తు పదార్థల వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత సామజంలోని ప్రతి ఒక్కరిది.ఆరోగ్యానికి హానికరమైన మాదకద్రవ్యాలను నిరోధించుటకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పిలుపునిచ్చారు.

నషా (%ఙ్ఞుంపుప్తు%) ముక్త భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జెవిఎల్ హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సంక్షేమ అధికారి శారద, కమ్యూనిటీ ఎడుకేటర్ విజయ, వివిధ శాఖ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువత పాటుపడాలని సూచించారు. మాదక ద్రవ్యాల నివారణ పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, డ్రగ్స్ తీసుకునే, అక్రమ రవాణా చేసే వారి గురించి తెలిసిన సమాచారాన్ని 1908 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయాలని సూచించారు.

## సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి షాక్

## వికారాబాద్ బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుమెతుకు ఆనంద్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 13( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా: వికారాబాద్ బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్,గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం మరియు అలీఖాన్ ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాను.తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ వ్యతిరేకించడం మరియు ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్ లను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుదాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేయడంతో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. గతంలో కూడా దాసోజు శ్రవణ్ ఒక ఉద్యమ నేతగా సహచర ఉద్యమకారుడికి అన్యాయం చేయొద్దంటూ కోదండరామ్ కు సైతం లేఖ రాశారు. న్యాయం కోసం గవర్నర్ గారి నిర్ణయంపై కోర్టుకు వెళ్లిన ఆయనకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషాన్నిచ్చింది. చివరకు న్యాయమే గెలిచింది,సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిది, సుప్రీం తీర్పుతోనైనా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి జ్ఞానోదయం జరగాలని ఆశిస్తున్నాను. కలగాలని తెలిపారు

## సిఎస్ఆర్ నిధులుతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

## కలెక్టర్ అధ్యక్షతన సిఎస్ఆర్ కమిటీ సమావేశం.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సిఎస్ఆర్ కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు,జిల్లాలోని అన్ని పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు సేకరించాలని,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు,గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులు ఎంత మేరకు ఖర్చు చేశాయి ,అన్న వివరాలు అందజేయాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు,ఇంకా సిఎస్ఆర్ నిధులు ఎన్ని నిధులు మిగిలి ఉన్నాయో సేకరించి,విద్య, వైద్య ఆరోగ్య వంటి అవసరమైన విభాగాలకు కేటాయించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ , సిఎస్ఆర్ క్లస్టర్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు,సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కాని పనుల వివరాలను,సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తున్న శాఖల నుంచి సేకరించేందుకు జిల్లా ప్రణాళిక అధికారికి ఆదేశాలు ఇచ్చారు,విద్యాశాఖలో సిఎస్ఆర్ నిధులతో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా విద్యాధికారి అందజేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా వైద్యాధికారి అందించాలి..సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టే అర్హత కలిగిన కంపెనీల వివరాలు, 2025–26 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉండే సిఎస్ఆర్ నిధుల వివరాలు సేకరించాలని సిఎస్ఆర్ కమిటీ సభ్యులకు ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, అవసరమైతే సంబంధిత శాఖలకు స్పొందించాలని సూచించారు,అలాగే,జిల్లాలో అవసరమున్న పనులను గుర్తించి, వాటి వివరాలను సిఎస్ఆర్ కమిటీకి నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న పనుల నాణ్యత,నిర్మాణ ప్రమాణాలను ఈ ఈ సోషల్ వెల్ఫేర్ , సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు తనిఖీ చేయాలన్నారు. తదుపరి సమావేశానికి సిఎస్ఆర్ నిధులకు సంబంధించిన సమగ్రంగా వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు,ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్,సిపిఓ బాలశౌరి, డి ఏ ఓ వెంకటేశ్వర్లు,డిఐఈఓ గోవిందరావు ,డి ఏం %ఐ%హెచ్ ఓ ,నాగ నిర్మల ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

## తుళ్లూరు లో బసవతారకం క్యాన్సర్

## ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభం

విజయవాడ తుళ్లూరులో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులకు ట్రస్ట్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ పూజలు జరిపారు. పూజా కార్యక్రమాల్లో నారా బ్రాహ్మణి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. రూ.750 కోట్లతో మొదటి ఫేజ్ 500 పడకలు, రెండో ఫేజ్ లో మరో 500 పడకలకు విస్తరణ జరగనున్నాయి..

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు వంకలు.

అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి.

జహీరాబాద్ సబ్-డివిజన్ పరిధిలో గల చెరువు, వాగులు,బ్రిడ్జ్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్/గత రెండు, మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా, రానున్న రెండు రోజులలో జిల్లాకు భారీ వర్ష సూచన ఉండటం, ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరే వరద ప్రవాహం వలన చెరువులు,వాగులు,బ్రిడ్జ్ ల వద్ద పరిస్థితిని సమీక్షించడానికి జహీరాబాద్ సబ్-డివిజన్ పరిధిలో గల చెరువులు, బూచనెల్లి వాగు, నారింజ బ్రిడ్జ్,రాయిపల్లి బ్రిడ్జ్, జహీరాసంఘం,న్యాలకల్, రాయికోడ్ మండలాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు,ఈ వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పూరాతన ఇండ్లు,లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. ఆనకట్టలు ప్రమాద అంచున ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. వరద ప్రవాహం పెరిగి,ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది,ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జలాశయాలు చెరువులు, కుంటలు నిండు కుండలా మరే అవకాశం ఉందని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను చూడడానికి,దాటడానికి ప్రయత్నించకూడదన్నారు,నిన్న రాయికోడ్ మండలం లోని యుసుఫ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పిట్లవాగు దాటుతు ప్రమాదవశాత్తు మృతి చెందాదని పిట్ల వాగును సందర్శించిన ఎస్పీ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. వరద ప్రవాహం వచ్చే సమయంలో ఎవ్వరూ వాగును దాటాడానికి ప్రయత్నించకూడదని,సూచించారు,అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు,ఈ సందర్శనలో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్,టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం,రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు,సబ్ డివిజన్ ఎస్ఐ లు తదితరులు ఉన్నారు.

# మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి




ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజాబలం ఆగస్టు 13/మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి అదనపు కలెక్టర్ నగేష్ నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను పెద్ద ఎత్తున నిర్వహణ,బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నశా ముక్త్ భారత్ అభియాన్ 5వవార్షికోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళ శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ ను అదనపు కలెక్టర్ నగేష్ చేయించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి గా ప్రతి ఒక్కరూ అవ్వాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు శక్తివంచన లేకుండా పోరాడాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్,ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి జగదీష్,మైనారిటీ జామల నాయక్ ,సిడిపిఓ హేమ భార్గవి, అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ స్కీం పై కలెక్టర్ సమీక్ష

## అవగాహన సదస్సులు, కార్యక్రమాల పై ఆరా



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు – 13 (ప్రజాబలం ప్రతినిధి)పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీం పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అమలులో భాగంగా ఐ జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో రెడ్కో అలాగే వివిధ శాఖల అధికారులతో బుధవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సమీక్ష సమావేశం నిర్వహించగా.. మరోసారి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 5000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో ఈ పథకంపై వివిధ అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పథకంలో భాగంగా ఆయా గ్రామాల్లో సౌర విద్యుత్ వినియోగించేలా డి ఆర్ డి ఓ, డి పి ఓ ఇతర శాఖల ఆధ్వర్యంలో సదస్సులు కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ పథకంలో భాగంగా అందించే సబ్సిడీపై వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం ఎక్కువగా చేసే గ్రామాన్ని త్వరలో ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో వినోద్ కుమార్ జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ పంచాయతీరాజ్ శాఖ ఈ సుదర్శన్ రెడ్డి అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్ కో డీఎం మునీందర్ రెడ్డి పిడిఓ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఆరిగోస హరీష్ రావు

సిద్దిపేట యూరియా కోసం రైతులు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితి కల్పించాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై హరీష్ రావు మండిపడ్డారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తీరిన రైతులను చూసి ఆయన ఆగి రైతులతో మాట్లాడారు.హరీష్ రావు మాట్లాడుతూ రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతులు ఉసురు తగులుతుందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడం లో విఫలం అయ్యారని మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరత పై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసురు ఉట్టిగా పోదని అన్నారు.నాలుగు రోజుల నుండి వ్యవసాయ పనులు వృధా చేసుకొని రైతులు పడిగాపులుకాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లకు తగిన గుణపాఠం చెప్తారు. రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీ కి పోయాడు కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు ఎక్కువ పని తక్కువ అని ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డి కి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కెసిఆర్ ఉన్నప్పుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని అన్నారు. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాని అన్నారు.

# రాజన్న ఆలయ ఈవో రాధాబాయి అనుబంధ ఆలయాల సందర్శన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆలయాలను, రాజన్న ఆలయ ఈవో రాధాబాయి సందర్శించారు. బద్ది పోచమ్మ ఆలయం, శ్రీ భీమేశ్వరాలయం, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయాల నిర్వహణపై సమీక్ష చేపట్టి, డి సి ఆర్ లు ( దినచర్య రిజిస్టర్లు)ను పరిశీలించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిశుభ్రత మరియు భక్తుల కోసం అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఆలయాలను సందర్శించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వారికి సేవలందించాల్సిన బాధ్యత ఆలయ సిబ్బందిపై ఉందని ఈవో సూచించారు.



ఈ సందర్భంగా ఈవో తో పాటు అనుబంధ ఆలయాల పర్యవేక్షకులు ఊడెపు వెంకట ప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్ శ్యామ్ మరియు ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ 2 వ బైపాస్ రోడ్డులో బురద గుంతలో పడ్డ వృద్ధ దంపతులు.

## వర్షం నీటి నిల్వతో కనపడని గుంతలు.
## స్వల్ప గాయాలతో బయటపడ్డ దంపతులు.
## చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు.




**వేములవాడ టౌన్,( ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణం రెండవ బైపాస్ రోడ్డు లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం ముందు పెద్ద గొయ్యి ఏర్పడి అట్టి గొయ్యిలో వర్షపు నీరు నిల్వ కావడంతో అదే రోడ్డుపై తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్ పై రాజన్న ఆలయానికి వెళ్తున్న వేములవాడ పట్టణానికి చెందిన పిల్లి. పోశెట్టి దంపతుల వాహనం ఒక్కసారిగా గోతిలో పడడంతో దంపతులు ఇద్దరూ బురద నీటిలో పడిపోయి నారు. దంపతులకు స్వల్ప గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం మొదలు శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం ముందు పెద్ద గొయ్యి ఏర్పడి వర్షం పడినప్పుడు ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప అట్టి గొయ్యి ఉన్న ప్రాంతంలో మరమ్మతులు చేయడం లేదని వేములవాడ పట్టణవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రెండవ బైపాస్ రోడ్డులో ఏర్పడిన గొయ్యిని పూడ్చి, అట్టి రోడ్డును మరమ్మతు చేయాలని వేములవాడ పట్టణ వాసులు కోరుతున్నారు.

# వేములవాడలో న్యాయవాదుల విధుల బహిష్కరణ.

## కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఆసిఫాబాద్ కోర్టు చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, న్యాయవాది పీ. నరహరి పై కొంతమంది దాడి చేసి గాయపరచడాన్ని ఖండిస్తూ వేములవాడలో కోర్టు విధులను బుధవారం రోజున న్యాయవాదులు బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి మాట్లాడుతూ న్యాయవాది నరహరి పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు గన్ లైసెన్స్ మంజూరు చేయాలని, ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్, గుడిసె సదానందం, పొత్తూరు అనిల్ కుమార్, కొడిమ్యాల పురుషోత్తం, నక్క దివాకర్, నాగుల సంపత్ గౌడ్, సుంకపాక నవీన్, పంపరి శంకరయ్య, జెట్టి శేఖర్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ నరేష్, గుడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాలి కేటీఆర్ పిలుపు

హైదరాబాద్ రాష్ట్రంలో కురుస్తున్న బారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా లేకపోయినా, ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైనచోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే, వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.

## అంగరంగ వైభవంగా గృహప్రవేశం.
## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు - గొల్లపల్లి గ్రామంలో కలకుంట్ల లక్ష్మణరావు- రమణ దంపతులు ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు చీర సారపెట్టి, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు మాట్లాడుతూ మా కలల ఇల్లు ఈరోజు సహకారం అయిందని, దీనికి సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మా జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.



# అయ్యా కమిషనర్ ఇంత నిర్లక్ష్యమా

## జోగిపేట మున్సిపల్ అధికారుల తీరు పూర్తిగా నిర్లక్ష్యం
## తక్షణమే సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలి
## సిపిఎం అందోల్ డివిజన్ కన్వీనర్ విద్యాసాగర్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 13 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** జోగిపేట మున్సిపాలిటీ పట్టణంలో విచ్చలవిడిగా పిచ్చి మొక్కలు కాలువల మురికి ఉండడంతో, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి, పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, సిపిఎం అందోల్ డివిజన్ కన్వీనర్ విద్యాసాగర్,అన్నారు, ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్,కు వినతిపత్రం అందజేశారు, అనంతరం విద్యాసాగర్,మాట్లాడుతూ, పట్టణంలో నెలకొన్న అపరిశుభ్రత, మురికి వల్ల దోమలు విచ్చలవిడిగా చెలరేగుతున్నాయని, తక్షణమే దోమల నివారణ మందు పిచికారి చేయాలని, పిచ్చి మొక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు, ఇటీవల జోగిపేట పట్టణంలో 5వ, తరగతి చదువుతున్న పిట్ల నవ్య శ్రీ, పాము కాటుతో.. కుమ్మరి భాస్కర్,కుమార్తె యశస్విని, డెంగ్యూ జ్వరంతో నీలోఫర్ ఆసుపత్రిలో మృతి చెందిన ఘటనలు మరువకముందే, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ ఫీవర్ కేసులు నమోదవుతున్నాయని ఆయన అన్నారు సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు, ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి, అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేసి, పిచ్చి మొక్కలు గడ్డిని తొలగించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టి జోగిపేట పట్టణ ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు సురేష్ తదితరులు పాల్గొన్నారు.....

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వేడుకలు




**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఆగస్టు 13 నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య , బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ , పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ , తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు గొప్ప పిలుపునిచ్చారు.గత 5 సంవత్సరాలుగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తోంది.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలందరూ విద్యాసంస్థలు, కాలనీలు, ఇండ్లలో %-% ప్రతి ఇంటిపై భారత త్రివర్ణ పతాకం ఎగురేయాలి.కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశభక్తి భావనతో కార్యక్రమాలు నిర్వహించాలి.ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో వేలాది విద్యార్థులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని, తమ ఇండ్లపై జెండా ఎగరేస్తామని తెలిపారు.రేపు ఆగస్టు 14 ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్డుపై జరిగే తిరంగా యాత్రలో కుల,మత, ప్రాంతాలకు అతీతంగా వేలాదిగా ప్రజలందరూ పాల్గొనాలని కోరుతున్నా.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలి.భారత సైనికుల త్యాగాలను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం.అదేవిధంగా ఆగస్టు 14, 2025 %-% విభజన గాయాల స్మృతి దినం సందర్భంగా.... భారత విభజన సమయంలో జరిగిన విషాద గాథను రాబోయే తరాలకు తెలియజేసేలా అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 13 : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన కంబెం మౌనిక తండ్రి సత్తయ్య కు గత మూడు నెలలుగా కాలుకు వ్యాధి వచ్చి హైదరబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా గతంలో 2,50,000 వేలు ఎల్ ఓ సీ అందచేయగ, వ్యాధి నివారణ కాక పోగ మరల 2,50,000 వేల రూపాయల ఎల్ ఓ సీ మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు గారు మంజూరు చేయించగా వీరి కుటుంబ సభ్యులకు ఆర్ జీ పీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దం త్రిమూర్తి ఎల్ ఓ సీ నీ అందచేశారు. నిరూ పేద కుటుంబం అయిన మాకు ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి రుణ పడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.కార్యక్రమం లో మాజీ జడ్ పి టీ సీ గద్దం నాగరాణి త్రిమూర్తి అక్కల కృష్ణ ,బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్

## అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

## పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 : అత్యవసర సమయాల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించండి రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ గారు తెలిపారు.వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత మరియు ప్రాణ రక్షణ ను దృష్టిలో పెట్టుకొని ద్యామ్స్ మరియు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్లరాదు.చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్లరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి.స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్,పంచాయతీ,విద్యుత్, ఆర్&బి,వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా,ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా,రెండు దిక్కుల ప్లాస్టిక్ కోన్స్,బారికేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పోలీస్స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర,ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు,వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేకంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు,సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి.వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి,గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్లు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 : వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజా రక్షణ చర్యలలో అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు,లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు,ఉధృతంగా ప్రవహించే నదులు,వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని,పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్ల సమీపానికి వెళ్ళకూడదని,రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని,చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని,అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం ఇతర వివరాల కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి,24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని,జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు.అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# మాఫియా గుప్పిట్లో ఎక్సైజ్ శాఖ

## గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం

## యదేచ్ఛంగా నకిలీ మద్యం కల్తీ కల్లు

## షరా మామూలే అంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 13 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా : నియోజకవర్గంలో మద్యం మాఫియా రాజ్యమేలుతోంది, వారు చెప్పిందే ఎక్సైజ్ శాఖ అధికారులకు వేదం, ఉన్నతాధికారులకు ఒక ప్యాకేజీ, కిందిస్థాయి ఉద్యోగులకు మరో ప్యాకేజీ, చొప్పున వాటాలు వేస్తూ, యదేచ్ఛంగా తమ కల్తీ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు, దీంతో మద్యం ప్రియుల జేబులు గుల్లవడమే కాకుండా ఆరోగ్యం సైతం పాడవుతుంది, కల్తీ కల్లు ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంది, కల్లును రసాయనాలతో తయారుచేసి ప్రజల ప్రాణాల తో చెలగాటమాడుతున్నారు నాణ్యమైన చెట్టు కల్లునే విక్రయించాలి, అయితే చాలాచోట్ల అలా జరగడం లేదు, కల్లు దుకాణదారుల మధ్య పెరిగిన పోటీ నేపథ్యంలో ఒకరిని మించి మరొకరు,కల్లు తయారీలో మత్తు పదార్థాలు వినియోగిస్తున్నారు, దీంతో నియోజకవర్గంలో కల్తీ కల్లు ఏరులై పారుతోంది, ఫలితంగా చాలామంది ఆరోగ్యం దెబ్బతింటుంది, మద్యం ధరలు పెరగడంతో తక్కువ రేటుకు వస్తున్న కల్లు వైపు జనం మొగ్గు చూపుతున్నారు, పైగా మత్తు ఉండడంతో మందు బాబులు ఆకర్షితు లవుతున్నారు, ఎక్సైజ్ శాఖ అధికారులు, నెలనెలా మామూళ్ల మత్తులో ఉండి, వైన్ షాపులు, కల్లు దుకాణాల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఇష్టంను రాజ్యాంగ తమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు, మందుబాబుల ఆగడాలు శృతిమించినప్పుడు, స్థానికులు ఫిర్యాదు ఇచ్చినప్పుడే, ఆబ్కారీ, పోలీస్,విభాగాలు హడావుడీ చేస్తున్నాయి, అరకొర జరిమానాలు విధించి చేతులు దులుపుకుంటున్నాయి, ఒకవేళ అధికారులు తనిఖీలకు వస్తున్నారంటే ముందస్తుగా వ్యాపారులకు సమాచారం అందించేందుకు, ఓ విభాగమే పనిచేస్తుందంటే అతిశయోక్తి కాదు

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించిన వేములవాడ రూరల్ పోలీస్.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), బుధవారం రోజున వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మాదకద్రవ్యాల గురించి అవగాహన కలిగి ఉండాలి అని మాదకద్రవ్యాల ద్వారా కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, నూకలమర్రి వారి ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బాపురెడ్డి, కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.







# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 13:** మందమర్రి మండలంలోరెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించడమే కాకుండా గ్రామాల్లో కాలనీలో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు అత్యవసరం అయితే గాని ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. శిథిలమైన ఇల్లు, ప్రహరీల వద్ద ఉండకుండా దూరంగా ఉండాలని ఆయన కోరారు. వర్షం కారణంగా ఏదైనా ఇబ్బందులు తలెత్తితే రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, మండల ప్రజా పరిషత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు.

# మణికొండ మున్సిపాలిటీ నిర్లక్ష ధోరణి





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 13 ఆగస్టు 2025**మణికొండ మున్సిపాలిటీ పరిధిలో 2021 వ సంవత్సరం సెప్టెంబర్ నెల 25 న వర్షా కాలంలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష వైఖరిలో భాగంగా బారికేడ్లను కట్టనందువలన రజనీకాంత్ అనే 35 సంవత్సరముల నవయువకుడు, సాఫ్టువేర్ ఉద్యోగి గోల్డెన్ టెంపుల్ ముందు డ్రైనేజీ లైన్ లో పొరపాటున పడి కొట్టుకొని పోవడం ద్వారా ఒక నిండు ప్రాణం బలి కావడం జరిగినది, అందుకు పరిష్కారంగా 5 లక్షల రూపాయలు అతని ప్రాణానికి మునిసిపల్ అధికారులు విలువ కట్టి చేతులు దులుపుకోవడం జగమెరిగి సత్యం కాగా, అట్టి పరిస్థితికి కారణ భూతుడైన కాంట్రాక్టురుపై ఏమి చర్యలు తీసుకున్నారో ఇప్పటి వరకు ప్రజలకు తెలియ పరచక పోవడం ప్రభుత్వ అధికారుల ప్రత్యేకతగా ఉన్నదని స్థానికులు తెలియ పరుస్తున్నారు. మళ్ళీ అటువంటి చర్య పునరావృత్తం కాకుండా చూడడం అధికారుల ప్రథమ కర్తవ్యం కాగా, అధికారుల నుండి స్పందన మాత్రం శూన్యమని అందుకు ఉదాహరణగా భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు అదే గోల్డెన్ టెంపుల్ ప్రక్కన గల కూడలికి ముందు నాణ్యత పాటించని డ్రైనేజీ కవరులు వేయడం జరిగినదనీ పదే పదే తెలియ జేయడం చెవిటోడి ముందు శంఖ నాదంలాగ వినబడదని, అందులోని నాలుగు సిమెంట్ దిమ్మ కవర్ లలో నుండి ఒక సిమెంట్ దిమ్మ మార్చుడం మంమహ అని సాగడం పరిపాటి కాగా మళ్ళీ ఇంకొక సిమెంట్ దిమ్మ దెబ్బ తినడం పరిపాటిగా మారిందని స్థానికులు మొర పెట్టుకొని పిర్యాదు పై పిర్యాదు చేయడం ఎట్టకేలకు కాస్త పటిష్టమైన ఒకే ఒక సిమెంట్ దిమ్మ మాత్రం వేయడం ప్రతిఫలహంగా ప్రక్కన ఉన్న కవర్ దిమ్మ కాస్త ఊగిసలాడు తున్నదని తెలిసినా స్పందించక పోవడం అధికారుల నిర్లక్ష ధోరణికి పరాకాష్టగా ఉన్నదని స్థానికులు వాపోయారు. కావున మరియొక దుర్ఘటన ఉదంతం జరుగక ముందే గోల్డెన్ టెంపుల్ వద్ద ఊగిసలాడుతున్న సిమెంట్ దిమ్మలను అన్నింటిని ఏక మొత్తంగా మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగష్టు 13/**బుధవారం జిల్లా కేంద్రంలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీఓ రమాదేవి, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అటహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామితో జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీస్ శాఖ ద్వారా ముఖ్య అతిథులకు గౌరవ వందనం స్వీకరణ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత సాంస్కృతిక ప్రదర్శనలు,స్టాల్స్ ఏర్పాటు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎటువంటి లోటుపాట్లు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు,ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 15 నుండి చిక్కడపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆగస్టు 13 హైదరాబాద్లోని చిక్కడపల్లి న్యూ ఎరా కాలేజీ ఎదురుగా భాగ్ లింగంపల్లి రోడ్డులో గల శ్రీకృష్ణ మందిరంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఈనెల 15 16 17 తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ టీ గౌరీ శంకర్ తెలిపారు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే నృత్యాలు, గోపూజ, సంగీత నృత్య భజన కీర్తనల వేద పారాయణం ధార్మిక ప్రసంగాలు ప్రముఖులకే ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు అతిథులుగా డాక్టర్ కె.వి.రమణాచారి, పివి మనోహర్రావు ,మురా గోపాల్, రవి చారి, డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, సంగునూరు చంద్రశేఖర్, నిట్టల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది రాష్ట్ర కార్మిక, ఉపాధి,గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13** రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో కార్మెల్ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఫాదర్ ఫిలిప్ లతో కలిసి హాజరై కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని,రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించడం ద్వారా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యతో సమాజంలో గౌరవం పెరుగుతుందని, మనిషి దైనందిన జీవితంలో చదువు ఎంతో ఆవశ్యకమని తెలిపారు.బాల్యం నుండి నేర్చుకున్న సంస్కారం, చదువుతో భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,ఏకాగ్రతతో చదవాలని,విద్యతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, జిల్లాలో విద్యారంగంపై అధికారులు వహించిన శ్రద్ధ అభినందనీయమని అన్నారు.గత సంవత్సరం నీరు, మురికి నీటి వ్యవస్థ,రహదారులపై ప్రభుత్వం శ్రద్ధ వహించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని,ఈ సంవత్సరం విద్యారంగంపై దృష్టి సారించి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మందమర్రి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలలో ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పరిశ్రమల నిర్వహణకు మానవ శక్తి అవసరమని, ఇందుకు గాను ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థ లను అభివృద్ధి చేస్తూ జిల్లాలో 4 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణ అందిస్తుందని తెలిపారు. టాటా సంస్థ సమన్వయంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ఇతర అధునాతన సాంకేతికత కలిగిన కోర్సులను శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ ప్రాంతంలో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను చేరువులో అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 13 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని రెబ్బనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మన్నే సూర్యారావు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా అతని కుమారుడు మన్నే దేవయ్య కుమారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసినారు. ఈ సందర్భంగా ఆర్ జీ పీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి అందచేసినారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొప్పిది మురళి కృష్ణ,కందుల అశోక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరికొండ నవీన్,గ్రామ కమిటీ అధ్యక్షులు కొట్టే శ్రీనివాస్, ఒడ్డె ప్రభాకర్,ఎంబాడి తిరుపతి, మన్నే అబ్రహామ్,మండల నాయకులు బత్తుల రమేష్,యూత్ నాయకులు బొంగిరి అరుణ్ లు పాల్గొన్నారు.


# వేములవాడ లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరైన కేటీఆర్, చల్మెడ.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ రూరల్ మండలం మాజీ జడ్పీటీసి ఏషా వాణి - తిరుపతి ల కూతురు వివాహ వేడుకకు వేములవాడ పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరగగా, చందుర్తి మండల సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ కూతురు వివాహ వేడుక మహారాజ ఫంక్షన్ హాల్లో జరుగగా, అలాగే బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామ మాజీ సర్పంచ్ రంగి రేణుక - తిరుపతి కుమారుని వివాహ వేడుక రిషి గార్డెన్లో జరుగగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ %c% మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్, వేములవాడ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జిల్లా పరిషత్ చైర్పర్సన్ తుల ఉమా, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ నేలకొండ అరుణ-రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, వేములవాడ పట్టణ మాజీ కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, అర్బన్, రూరల్, చందుర్తి, కోనరావుపేట మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు ఆర్.వి. కర్ణన్



**గ్రేటర్ హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సూచనలు పస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో మోడరేట్ వర్షాలు కురుస్తున్నాయి.

సాయంత్రం నుండి అధిక వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది.

నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు

నగరంలో వర్షాల నేపథ్యంలో హై అలెర్ట్ గా ఉన్నాం . ఉద్యోగులు, సెలవులు రద్దు చేసాం.

ఉన్నత అధికారులను హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశించాం

రిలీఫ్ కార్యకలాపాలను డిప్యూటీ కమిషనర్, స్థానిక తహసీల్దార్ లు చూసుకుంటున్నారు.

జీహెచ్ఎంసీ కి అప్లికేషన్ , కంట్రోల్ రూమ్, మీడియం ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పై సత్వరమే స్పందిస్తున్నాం

మ్యాన్ హోల్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దు.

మ్యాన్ హోల్ పై ఏమైనా ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ కు విభాగాల అధికారులు , ప్రజలు తెలియజేయాలి

టాఫిక్ చోకింగ్ పాయింట్ లపై ప్రత్యేక ఫోకస్ పెట్టాం. ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్, హైడ్రా తో సమన్వయం చేసుకుంటున్నాం.

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లోని కంట్రోల్ ను తనిఖీ చేసిన జీహెచ్ఎంసీ కమిషనర్.

ఫిర్యాదులు పై ఆరా తీసిన కమిషనర్

*గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ*

ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో మోడరేట్ వర్షాలు కురుస్తున్నాయి.

సాయంత్రం నుండి అధిక వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది.

నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు

నగరంలో వర్షాల నేపథ్యంలో హై అలెర్ట్ గా ఉన్నాం . ఉద్యోగులు, సెలవులు రద్దు చేసాం.

ఉన్నత అధికారులను హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని ఆదేశించాం

క్షేత్ర స్థాయిలో రిలీఫ్ కార్యకలాపాలను డిప్యూటీ కమిషనర్ లు, స్థానిక తహసీల్దార్ లు చూసుకుంటున్నారు.

జీహెచ్ఎంసీ కి అప్లికేషన్ , కంట్రోల్ రూమ్, మీడియం ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పై సత్వరమే స్పందిస్తున్నాం

నాలా ల వద్ద ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టాం.

మ్యాన్ హోల్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దు.

మ్యాన్ హోల్ పై ఏమైనా ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ కు విభాగాల అధికారులు , ప్రజలు తెలియజేయాలి

ట్రాఫిక్ ఫ్లో స్మూత్ గా ఉండేలా ప్రత్యేక చర్యలు

ట్రాఫిక్ చోకింగ్ పాయింట్ లపై ప్రత్యేక ఫోకస్ పెట్టాం. ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్, హైడ్రా తో సమన్వయం చేసుకుంటున్నాం.

# మూసారాంబాగ్ బ్రిడ్జి పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

**వర్షాల నేపథ్యంలో మూసీ నీటి మట్టాలపై నిఘా కొనసాగిస్తూ పరివాహక ప్రజలను అప్రమత్తం చేయాలి**

**వర్షాల సమయంలో మూసి తో పాటు వరద ప్రాంతాలకు వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి**

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్**




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఆగస్టు 13 , 2025: నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మూసి పరివాహక ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా , లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవార ఉదయం జీహెచ్ఎంసీ కమిషనర్ మూసారాంబాగ్ , మలక్ పేట సర్కిల్ ల పరిధిలో సంబంధిత డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు.

మూసారాంబాగ్ వంతెన సహా ప్రగతి లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించారు.

మూసి వెంబడి ప్రయాణిస్తూ నీటి ప్రవాహ ఉధృతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు, జాగ్రత్తలను సమీక్షించారు.

మూసారాంబాగ్ బ్రిడ్జి పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని అన్నారు. టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖలు సమన్వయంతోభద్రత ప్రమాణాలు నిక్కచ్చిగా పాటిస్తూ, వర్షాకాలంలో కనెక్టివిటీనీ పెంచుతూ రవాణా సౌకర్యాలు మెరుగుపరిచే కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ అధికారులకు సూచించారు.



నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా మూసీ నీటి మట్టాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, సమీప ప్రాంతాల ప్రజల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

వర్షాకాలంలో ప్రజల రక్షణే మా ప్రాధాన్యం. ప్రతికూల వాతావరణంలోనూ ప్రాజెక్టులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలి” అని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఈ సందర్భంగా తెలిపారు.

మూసీ నది పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అధికారిక హెచ్చరికలను గమనిస్తూ , భారీ వర్షాల సమయంలో వరద ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ అన్నారు.

## కొత్వాల్ గూడ ఎకో పార్క్ పై ప్రభుత్వ నిర్లక్ష్యం కేటీఆర్

హైదరాబాద్ కొత్వాల్ గూడా ఎకో పార్క్ ఆలస్యంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 13 నెలల క్రితం ఆలస్యాన్ని గుర్తించిన కేటీఆర్, పనుల ఆలస్యం పైన ప్రభుత్వానికి సూచనలు చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాల క్రితమే మెజార్టీ భాగం పనులను పూర్తి చేసింది . అయినా ఈరోజు వరకు పార్క్ ప్రారంభం కాని దుస్థితి వుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సేవ కంటే రాజకీయాలు, ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తోందన్న కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ స్థాయి పార్క్, ప్రస్తుత ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అసమర్థత, నిర్లక్ష్యం ప్రధాన లక్షణాలుగా మారాయని వ్యాఖ్యనించారు. ప్రజల సౌకర్యాలు, అభివృద్ధి పనులు పక్కనపెట్టి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రచార యాత్రలకే ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్, అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ అశక్తతతో నిలిచిపోయిందనీ ఆరోపించారు. ఇది నిస్సహాయ ప్రభుత్వం, నిస్సహాయ పాలన అని కేటీఆర్ అన్నారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారు.

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ ప్రజలారా.. బీజేపీ పార్టీ ఓట్లు చోరీ విషయంలో ఎన్నికల కమిషన్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారికి మద్దతుగా నిలవండి...టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలపై ఎంక్వైరీ చేయడం లేదు

....అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండకూడదు అనేది బిజెపి కుట్ర

... రాహుల్ గాంధీకి ప్రధాని పదవి కొత్త కాదు.. ఆ ప్రధాని పోస్టు పుట్టిందే వాళ్ళింట్లో

ఈసీ ని రాహుల్ గాంధీ ప్రశ్నించారు..

రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి ది కక్ష సాధింపు

ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల ద్వారా దొంగ ఓట్లు తయారు చేసారు

ఎలక్షన్ కమీషన్ కూడా ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ రీడర్ అని చెప్పక తప్పదం లేదు

పాకిస్తాన్ లాంటి విధానాలు అమలు చేయాలనే కుట్ర బిజెపి చేస్తోంది

ఓటుహక్కు మి చేతిలోంచీ పోవాలనేదే బిజెపి ఆలోచన ప్రజలారా గమనించండి

రాహుల్ గాంధీ ప్రయత్నాలకు తోడవండి..

ఆ పోస్టు ఆశ పెద్దగా వారికి ఉండదు...

అలమరా ఎత్తుకెళ్ళిపోడు ఏ దొంగా.. ఏం అనుకుంటున్నారు కిరణ్ కుమార్ రెడ్డిగారూ..

ఏపీకి బిజెపి తండ్రి, జగన్ చంద్రబాబు కొడుకులు...

ఏపీ పాలిటిక్స్ కల్లుదుకాణం దగ్గర కూచునే అన్నదమ్ముల్లా ఉంటుంది

బిజెపి కల్లు దుకాణం.. అన్నదమ్ములు చంద్రబాబు, జగన్..

రాష్ట్ర విభజనకు లెటర్లు ఇచ్చింది చంద్రబాబు, జగన్

మా కాంగ్రెస్ లో అందరూ దమ్మున్నోళ్ళమే..

కోమటిరెడ్డి సోదరులు దమ్మున్న వాళ్ళే...

చంద్రబాబు, జగన్ లు ఇద్దరూ బానిసలు...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ ప్రజలారా.. ఓట్ల చోరీ విషయంలో ఎన్నికల కమిషన్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవండి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అభ్యర్థన.

కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారు

ఈసీ ని రాహుల్ గాంధీ ప్రశ్నించారు..

రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి ది కక్ష సాధింపు

ఎలక్షన్ కమీషన్ బిజెపి అడుగు జాడల్లో నడుస్తోంది

బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి

దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్నాయి

ప్రతీ ఒక్కరికీ ఓటు ద్వారా స్వతంత్రం, స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించింది

ఎవ్వరూ ఊహించని విధంగా మూడోసారి మోదీ ప్రధాని అయ్యాక పలు అనుమానాలు వచ్చాయి

మోదీ ప్రధాని అవడానికి కారణమైన నలభైకి పైగా ఎంపీల ఓట్లు బోగస్ అని అనుమానం

అది నిజమా అబద్ధమా చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల కమీషన్ ది..

భద్రతగా భావించే ఎలక్షన్ కమీషన్ తప్పు దారి పట్టింది

మారు మూల గ్రామాలలో, కనిపించని ప్రాంతాలలో దొంగ ఓట్లను నమోదు చేయించి గెలుపుకు ప్రణాళిక చేసారు

దొంగ ఓట్ల ద్వారా అధికారం లోకి వచ్చారు..

ముప్పై, నలభై ఏళ్ళ నుంచీ ఇది జరుగుతోందని అనుమానం

వ్యూహాత్మకంగా బిజెపి చేస్తున్న ప్రయత్నం

దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్నాయి

దొంగ ఓట్లను తయారుచేసే నైపుణ్యం కలిగినవి బిజెపి, ఆర్ఎస్ఎస్

దేశం మొత్తం ఈ దొంగ ఓట్ల ప్రక్రియ జరిగింది

రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి ది కక్ష పూరితంగా వ్యవహరిస్తుంది

మూడోసారి బిజెపి రావడానికి చేసిన కుట్ర దొంగ ఓట్లు

ఎలక్షన్ కమీషన్ బిజెపి అడుగు జాడల్లో నడుస్తోంది

కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో మాజీ సీఎం

బిజెపి స్క్రిప్ట్ చదవాలి కాబట్టి కిరణ్ కుమార్ రెడ్డి అదే చేసాడు

కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి లీడరా, ఎన్నికల కమీషనరా అర్థం కాలేదు

బిజెపి ప్రముఖ్ ఇచ్చిన చిట్టీ తీసుకుని చదివాడు..

కిరణ్ కుమార్ రెడ్డి ఒక స్క్రిప్టు రీడర్...

పురంధేశ్వరి ఎన్టీఆర్ కూతురైనా బిజెపి స్క్రిప్టు చదవాల్సిందే..

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 13** భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మూడు, నాలుగు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించినదని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల లో నుండి బయటకు రావద్దని కోరారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం, తీగలు తెగిపడటం, వరద నీరు నిలిచి పోవడం, చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు జిహెచ్ఎంసి %ఎవశ్రీజూశ్రీఅవ: 21111111. ాష్ట్రశీఅవ% : 040-23225397. లకు పిర్యాదు చేయాలని తెలిపారు. రోడ్లపై నీటితో నిండిన గుంటలు ఉండటం, జారిపడటం వంటివి జరిగే అవకాశాలు ఉన్నందున వాహనదారులు కూడా డ్రైవింగ్ లో జాగ్రత్తగా వ్యవహరించాలని వివరించారు. జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, శానిటేషన్ తదితర అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే పిర్యాదులపై సంబంధిత క్షేత్రస్థాయిలోని అధికారులకు తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఓపెన్ నాలాలు పొంగి వరదనీరు సమీపంలోని కాలనీలు, ఇండ్లలోకి చేరకుండా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ప్రధాన రోడ్లతో పాటు కాలనీలు, బస్తీలలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా, సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు13/**రాష్ట్ర ప్రభుత్వముమెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచించింది.

పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వేడుకల కార్యక్రమములో జాతీయ పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక ప్రదర్శనలు, విశిష్ట సేవలకుగాను అధికారులకు మరియు ప్రజలకు పురస్కార ప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com